
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 26, మే 2026 16 పేజీలు



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం, మే 25 ప్రభాతవార్త**
ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి

16వ పేజీలో...




# మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి.. మూల స్తంభాలు

## సీఎం రేవంత్‌రెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**
మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూల స్తంభాలని, మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడంతో పాటు మహిళల కోసం రూపొందించిన నూతన డిజైన్ ఇందిరమ్మ చీరలను ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ౹, తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో పాటు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా మహిళా సంఘాల ప్రతినిధులు ఖమ్మం కలెక్టరేట్ నుండి వర్చువల్ గా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి

2వ పేజీలో...

**ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన**
**మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులు, లాజిస్టిక్ పార్కుల ఏర్పాటు**
**మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం**
**సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.... మహిళలు ముందుండాలి**
**మహిళా సంఘ భవనాల శంకుస్థాపన, ఇందిరమ్మ చీరల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**



## ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్

# పనులు పూర్తి చేయాలి

**ఈవర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు**
**డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి**
**యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త**
ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనులపురోగతినిపరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా



ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి

2వ పేజీలో...

## తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు**

**ఖమ్మం, మే25, ప్రభాతవార్త**
జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి



2వ పేజీలో...

## మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలు

### మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ మహిళలు నిర్వహించే వ్యాపారాలు సొంత భవనాల నుంచి సాగేందుకు ప్రభుత్వం అద్భుత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని భావించిన ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు.మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే దిశగా మహిళా సంఘాల ద్వారా వెయ్యి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి నడుపుతున్నామని తెలిపారు. తొలి విడతగా 500కు పైగా బస్సులను పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, రిలయన్స్ వంటి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలే కాకుండా వ్యాపార నైపుణ్యాలు అందించేందుకు వీహబ్ ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు సీఎం తెలిపారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించి రైస్ మిల్లులు, పెద్ద గోదాములు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మహిళా సంఘాలు సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహంలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. మహిళలు పంట మార్పిడి విధానంపై కూడా విస్తృత అవగాహన కల్పించాలని సీఎం మహిళలకు, అధికారులకు సూచించారు.ఖమ్మం రైతులు మంచి అభ్యున్నతితో ఉన్నారని, కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ వంటి కమర్షియల్ పంటల వైపు మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.ఇందిరమ్మ చీరలను మహిళలు ఆదరిస్తుండడం సంతోషకరమని, వచ్చే ఏడాది మహిళలకు నూతన డిజైన్ చీరలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వి.ఓ భవనాలను నిర్మిస్తున్నామని తెలపగా, డిసెంబర్9లోపు వి.ఓ భవనాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

సిరివెన్నెల ఎఫ్.పి.ఓ కృష్ణవేణి, ఖమ్మం జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కొట్టే విజయలక్ష్మి మాట్లా డుతూ జిల్లాలో మహిళా సంఘ భవనాల నిర్మా ణం కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పాల్గొంటున్నారని తెలిపారు. ఇందిరా మహిళా డైరీ, పెట్రోల్ బంక్‌లు, మహి ళా మార్ట్‌లు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు వంటి అనేక కార్యక్రమాలను మహిళల కోసం అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ప్రత్యేకంగా భవనాలు కేటాయిస్తు న్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ శ్రీరామ్, సంబంధిత అధికారులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ము గూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతా రాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు.2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు. గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని మంత్రి తుమ్మల అన్నారు. ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజక వర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకుసహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్లదృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి మంత్రి తుమ్మల సూచించారు.భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు సీఈఈ శ్రీనివాస్ రెడ్డి కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపిఎస్, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మొదటి పేజీ తరువాయి..



ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు

### లక్ష రూపాయల జరిమానా

### ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ సి ఐ భానుప్రకాష్

### ప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్

**ఖమ్మం అర్బన్,మే25(ప్రభాతవార్త)**

ఇంట్లో ఒంటరిగా ఉన్న పదహారేళ్ల మానసిక వికలాంగురలైన బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా !! సెషన్స్ జడ్జి గౌరవ బి. శ్రీనివాస్ రావు సోమవారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2024 మే 6 న నిందితుడైన బత్తుల చంద్రశేఖర్ (రేదిశి టవర్స్, టేకులపల్లి, ఖమ్మం) మానసిక రుగ్మతతో బాధపడుతూ..ఇంట్లో వున్న బాధితురాలైన బాలికకు ఐస్‌క్రీం ఇస్తానని చెప్పి, మాయమాటలతో బలవంతంగా శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరఫున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు.విచారణ అధికారి ఇన్స్పెక్టర్ బానుప్రకాష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ డి. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోం గార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఎల్ అండ్ టీ గెస్ట్ హౌస్‌లో అగ్నిప్రమాదం

### ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

### పూర్తి స్థాయి విచారణకు ఆదేశాలు...

**మహదేవపూర్, మే 25, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ సమీపంలోని ఎల్ అండ్ టీ గెస్ట్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తక్షణ చర్యలు చేపట్టారన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు వేగంగా స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చారన్నారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. అయితే ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణ అనంతరం వెలుగులోకి రానున్నాయి. వారి వెంట కాటారం డీఎస్పీ అమరగాని సూర్యనారాయణ, మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఎల్అండ్‌టీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కాళేశ్వరం పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉచిత ఎగ్జిబిషన్

**మహదేవపూర్, మే 25, ప్రభాతవార్త**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటవస్తులు, వినోద కార్యక్రమాలు విశేషంగా ఆకర్షణీయంగా మారాయి.పుష్కరాలకు విచ్చేస్తున్న కుటుంబాలతో పాటు వచ్చిన చిన్నారులు ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ఆట వస్తువులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతున్నారు. ఈ వినోద కార్యక్రమాలు పిల్లలకు ఆనందాన్ని పంచడమే కాకుండా, పుష్కరాల సందడిని మరింత ఆహ్లాదకరంగా మారు మారుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ చిన్నారుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## గ్రామాల్లో రెచ్చిపోతున్న కుక్కలు...

### కుక్కలదాడిలో మహిళకు తీవ్ర గాయాలు...

### ఆస్పత్రికి తరలింపు.. చికిత్స పొందుతూ మృతి...

*లక్ష్మీదేవిపల్లి, మే 25 ప్రభాతవార్త:*

గ్రామాల్లో వీధికుక్కలు, కోతులు స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయి. తమకు ఆహారం లభించకపోతే ఏకంగా ఇళ్లమీదకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఇళ్లలోకి చొరబడి మరి సామాన్లు చిందర వందర చేస్తున్నాయి. పిచ్చికుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఎవరైనా వాటిని తరిమితే ప్రతిదాడికి పాల్పడుతున్నాయి. వాటి బలం పెరగడంతో జనం వాటిని చూసి పరుగులంకించుకుంటున్నారు. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్షీ మ్రదేవిపల్లి మండలం లో సోమవారం జరిగిన ఓ సంఘటన జిల్లా వాసులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఇన్ని రోజులు చిన్న పిల్లలపై దాడులకు పాల్పడిన వీధి కుక్కలు ఇప్పుడు ఏకంగా 40 ఏళ్ల మహిళపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడి ఆమె మృతికి కారణమయ్యాయి. ఈ సంఘటన విన్న ప్రతి ఒక్కరు భయభ్రాంతులకు గురవుతున్నారు. తమ గ్రామాల్లో వీధి కుక్కలు, కోతులను నివారించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థులకు విజ్ఞప్తి చేసిన ప్రజలు ఈ సంఘటన తెలిసిన తర్వాత వీధి కుక్కలు, కోతులు బెడద లేకుండా చూడాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ఆమె మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. లక్షి మ్రదేవిపల్లి మండలంలోని చాతకొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో సోమవారం కుక్క కాటుకి ఎం. రాములమ్మ (40) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... చేతకొండలో ఎస్సి కాలనిలో నివాసముంటున్న ఎం రాములమ్మ పై సోమవారం కుక్కలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో రాములమ్మకు తీవ్ర గాయాలు అయినాయి. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు చికిత్స పొందుతూ రాములమ్మ మృతి చెందింది. ఈ సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. గత కొంతకాలంగా వీధి కుక్కలు అనేకమంది చిన్నారులపై పెద్దవాళ్లపై కుక్కలు దాడులు చేస్తున్న సంఘటనలు ఎన్నో చోటు చేసుకుంటున్నాయి. వివిధ గ్రామాల్లో అనేక పిచ్చికుక్కలు వీధుల్లో అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు వాటిని పట్టుకొని బంధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేస్తున్నారు.





## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న మంగి మృతి.....

### కొన ఊపిరితో సిరి

*చంద్రుగొండ ప్రభాతవార్త*

చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామానికి చెందిన ఇస్లావత్ సిరి, భార్య మంగి దంపతులకు తీవ్ర గాయాలై కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇస్లావత్ మంగి 49 సంవత్సరాలు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కొనఊపిరితో సిరి ఉన్నట్లు తెలుస్తుంది బంధువులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరి తమ చేలో బోరు వేసే క్రమంలో బోరు బండి కోసం ఆదివారం రాత్రి జూలూరుపాడు వేల్లగా అక్కడే ఉన్న మంగయ్య బంజర గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇప్పుడే చంద్రుగొండ వైపు బోరు బండి వెళ్తుంది అని చెప్పగా సిరి తన భార్య మంగి నీతన మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని బోర్ బండిని క్రాస్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న మరో మోటర్ సైకిల్ హ్యాండిలను తలిగి అదే బోరు బండి వెనక చక్రాల కింద పడడంతో సిరి మరియు అతని భార్య మంగి తీవ్ర గాయాలు కాగా కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు మంగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సోమవారం వైద్యులు తెలిపినట్లు చెప్పారు మృతిచెందిన మంగి మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు జూలూరుపాడు పోలీసులు తెలిపారు. ఇకపోతే సిరి కొన ఊపిరితో ఇప్పుడా... ఇంకా సేప..... అన్నట్లుగా సిరి పరిస్థితి ఉంది వైద్యానికి సిరి బాడీ సహకరించకపోవడంతో వైద్యులు 99!! శాతం రికవరీ కావడం అసాధ్యమని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు దీంతో ఒకే ఇంట్లో ఒకరు మృతి చెందగా మరొకరు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న ఘటన మంగయ్యబంజర గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది ఈ ఘటనతో గ్రామంలో అందరిని కంటతడి పెట్టిస్తున్న హృదయ విదారకమైన ఘటన కాగా సిరి దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఇద్దరు అమ్మాయిలకు వివాహం కాగా అబ్బాయి చదువుకుంటున్నాడుపెద్ద కూతురు భర్త కూడా గత కొన్ని సంవత్సరాల క్రితం అదే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమె కూడా తల్లిదండ్రు ల వద్దనే ఉంటుంది తల్లి మృతి తండ్రి మృత్యువుతో పోరాడి ఒకవేళ ఓడిపోతే అనాధలుగా మారనున్న పిల్లలు.

## వడదెబ్బకు మహిళ మృతి

### టేకులచెరువులో విషాదం

### ఎండల తీవ్రతకు బలి ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణం పోయింది

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ టేకులచెరువు గ్రామంలో వడదెబ్బ ఒక మహిళ ప్రాణం తీసింది. గ్రామానికి చెందిన దాసరి దుర్గమ్మ, 56,ఆదివారం మధ్యాహ్నం వడదెబ్బతో మృతి చెందారు.ఆదివారం మధ్యాహ్నం దుర్గమ్మ ఎండ వేడిమికి తాళలేక తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురయ్యారు. వాంతులు, నీరసంతో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను భద్రాచలంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే కన్నుమూశారు.దుర్గమ్మ మృతితో టేకులచెరువు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 11 నుంచి 4 గంటల వరకు ఎవరూ బయటకు రావొద్దని, తరచూ నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ తాగాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చోరి కేసులో నిందుతులకు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

వదనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈ ఏడాది జనవరి 15 న తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20 తేదిన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు కొంత నగదు, టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులైన కాకరకాయల నరేష్ (వందనం, కందుకూరి) సోమాచారి (సత్తుపల్లి) అను వారి వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి నిందుతులను రిమాండ్ కు తరలించడం జరిగిందని,దీనిలో నిందుతులను శిక్ష పడే విధంగా సరైన సాక్షాలను సేకరించి కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేయగా సోమవారం మూడోవ అదనపు రినీదిల్స్ట్రిమ్మ మెజిస్ట్రేట్ మూడు సంవత్సరాలు జైలు శిక్ష, ఐదు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. దీనిలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీ. రాహుల్, విచారణ అధికారి ఎస్సై వీరేందర్, కోర్టు లేజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## PSARA యాక్ట్ ఉల్లంఘించిన సెక్యూరిటీ ఏజెన్సీ లపై కేసు నమోదు .

### టూ టౌన్ సిఐ బాలకృష్ణ.

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సెక్యూరిటీ ఏజెన్సీ లపై తనిఖీ నిర్వహించి పసారా యాక్ట్ ప్రకారంగా లైసెన్సులు లేకుండా, ప్రైవేటు ఏజెన్సీలను నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసుల నమోదుకు చర్యలు చేపట్టడమైనది . సెక్యూరిటీ ఏజెన్సీల వివరాలు నిర్వహిస్తున్న 1)వీరెల్లి నవనీత్ చౌదరి సెక్యూరిటీ !! హౌస్ కీపింగ్, మ్యాన్ పవర్ సర్వీసెస్ వీరెల్లి శ్రీనివాసరావు, 2) తిళిశి సెక్యూరిటీ మరియు హౌస్ కీపింగ్ సర్వీసెస్ శి. సుభాష్, 3) లీళి సెక్యూరిటీ హౌస్, కీపింగ్ సర్వీసెస్.... గొల్లమందల మంగయ్య, సమైక్య హౌస్ కీపింగ్ సర్వీసెస్ యజమాని మందాడి సామ్రాజ్యం. వీరందరూ కూడా గత కొంతకాలం నుండి శిళీతిళితి యాక్ట్ ఉత్తర్వులను ఉల్లంఘించి కొంతమంది వ్యక్తులకు ప్రైవేట్ గా సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలు కల్పిస్తున్నందున వీరందరిపై కేసు నమోదుకు చర్యలు తీసుకొనబడినది. ఇలాంటి సెక్యూరిటీ ఏజెన్సీలు ఎవరైనా శిళీతిళితి యాక్ట్ ద్వారా లైసెన్సులు పొందకుండా నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ హెచ్చరించారు.




## ప్రమాదవశాత్తు కుక్కర్ పేలి పండ్ల దుకాణం దగ్ధం

*నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి గ్రామం లోని కొత్త బస్టాండ్ దగ్గర గల భూక్య లక్షి మ్ర అనే మహిళకు చెందిన పండ్ల దుకాణంలో రొట్టెల కోసం సోమవారం కుక్కర్ లో పప్పు వండుతుండగా ప్రమాదవశాత్తు కుక్కర్ పేలి పళ్ళ దుకాణం దగ్ధమైంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదం వలన దాదాపు రూ.50వేలు నష్టం జరిగినట్లు అంచనా.

## విద్యుత్ షాక్ గురై ఇరువురికి గాయాలు లైన్మెన్ ను ఖమ్మం తరలింపు

*కారేపల్లి మే 25 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గ్రామంలో సోమవారం సాయంకాలం కాలి దుమారం ప్రభావంతో చెట్లు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గ్రామ సమీపంలో





లెవెన్ కె.వి లైన్ వద్ద లైన్మెన్ వెంకటేశ్వర్లు హెల్పర్ నరసయ్య లు మరమ్మత్తులు చేపట్టారు. కాగా ఒకేసారి లెవెన్ కె.వి లైనుకు విద్యుత్ సరఫరా జరగడంతో లైన్మెన్ వెంకటేశ్వర్లు నరసయ్యలు విద్యుత్ షాక్కు గురయ్యారు . కాగా లైన్మెన్ వెంకటేశ్వర్లు చాతి సమీపంలో కాలిపోవడంతో శ్రుహతప్పి కోల్పోయాడు. హెల్పర్ నరసయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తులు లైన్మెన్ కు ప్రాథమిక ప్రాథమిక చేస్తూ 108 కు సమాచారం అందించారు. అయితే మాదారం డోలమైట్ మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ ని ఏర్పాటు చేశారు. తీవ్ర గాయాల పాలైన లైన్మెన్ ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.



## వడదెబ్బకు మహిళ మృతి

*దమ్మపేట రూరల్ మే 25 ప్రభాతవార్త :*

వడదెబ్బ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చలమప్ప గూడెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం దమ్మపేట మండలం చలమప్ప గూడెం గ్రామానికి చెందిన బండారు నాగమణి (40) భర్తతో కలిసి గత మూడు రోజుల క్రితం కాలిపోయిన పామాయిల్ తోటలో పనికి వెళ్లి భార్యాభర్తలిద్దరూ నీళ్ళు పెట్టి తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటికి చేరుకున్నాక వడదెబ్బ తగిలిన నాగమణికి కళ్ళు తిరగడం, వాంతులు అవడం జరిగింది. వెంటనే సత్తుపల్లి హాస్పిటల్ కు తీసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. విషయమై భర్త దమ్మపేట పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## భవన నిర్మాణాలకు భూమి పూజ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని ఆరు నూతన వివో భవనాలు నిర్మాణానికి ప్రజాప్రతినిధులు అధికారులు సోమవారం భూమి పూజ చేశారు మండల పరిధిలోని కోయ నర్సాపురం నారాయణపురం కొత్తపల్లి కొత్తూరు మహదేవపురం తదితర గ్రామాలకు వివో భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ ఎంపీఓ వీరారెడ్డి ఎపిఎం జగదీష్ పంచాయతీరాజ్ అధికారులు పలువురు సర్పంచులు కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వారాంతపు సంత ప్రారంభం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం గ్రామంలో సోమవారం వారాంతపు సంతను సర్పంచ్ పాయం వెంకటేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆర్లగూడెం గ్రామంలో వారాంతపు సంత నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు సంతను సద్వినియోగం చేసుకోవాలని అలాగే చిరు వ్యాపారస్తులు ప్రతి సోమవారం సంతలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు సంతలో పలువురు వ్యాపారస్తులు ప్రజలు పాల్గొనడం సంతోషకరమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శైలజ గ్రామస్తులు చలపతిరావు సీతారాముడు



నాగేశ్వరరావు గంగరాజు తిరుపతిరావు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### - ఎనిమిదవ రోజుకు చేరిన వివోఏల సమ్మె

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం వివో ఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వివో ఏ ల దుమ్ముగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులు గట్టుపల్లి అరుణ గద్దల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం చేస్తున్న సమ్మె ఎనిమిదో రోజుకు చేరింది ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సమస్యలపై ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా స్పందన లేదని అందుకే నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని వారు తెలిపారు తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు వివో ఏ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలి అర్హులైన వారికి సీసీ పదోన్నత కల్పించాలి




వివో ఏ సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షలు ట్యాబ్ సౌకర్యం నెట్ సౌకర్యం కల్పించాలి 58 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆర్ వెంకటలక్ష్మి సడాలు కొండమ్మ వెంకటరమణ లత కమల రామకృష్ణ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితురాలికి నేస్తం ట్రస్ట్ చేయూత

### - వంటశాల నర్మదకు రూ.8 వేలు ఆర్థిక సాయం

### - సారపాకలో అండగా నిలిచిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచాన పడిన నిరుపేద మహిళకు నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం అందించింది. మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో సారపాకకు చెందిన వంటశాల నర్మదకు సోమవారం రూ.8,000 ఆర్థిక సాయం అందించారు.సారపాకలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వంటశాల ప్రభాకర్ స్థానిక ఐటీసీ కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వీరి స్వస్థలం పాల్వంచ మండలం దంతెలబోరు. 5 ఏళ్లు, 18 నెలల వయసున్న ఇద్దరు ఆడపిల్లలతో కుటుంబం సంతోషంగా జీవిస్తోంది.ఇటీవల జరిగిన ప్రమాదంలో నర్మదకు రెండు కాళ్లు, ఛాతీ పక్కటెముకలు విరిగిపోవడంతో మంచానికే పరిమితమైంది. పేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు, కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా కోలుకోవాలంటే 56 నెలలు పడుతుందని వైద్యులు చెప్పారు.ఈ విషయం తెలుసుకున్న నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు ఆదివారం




నర్మద ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకొండా రెడ్డి మాట్లాడుతూ, “దాతల సహకారం, ట్రస్ట్ తరపున రూ.8,000 ఆర్థిక సాయం అందిస్తున్నాం. ప్రభాకర్ అప్పు చేసి మరీ భార్యకు వైద్యం చేయించాడు. ఇద్దరు చిన్నారులతో ఉన్న ఈ కుటుంబానికి నేస్తం ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది“ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, గౌరవ సలహాదారు సంకా సురేష్, సభ్యులు దుగ్గిరెడ్డి బాలనారాయణ రెడ్డి, సోము రఘునాథ రెడ్డి, జింకల రాంగోపాల్ రెడ్డి, కైపు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## భద్రాచలంలో కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో న్యాయవాది ఖాజా మోయిన్‌ఉద్దీన్‌పై జరిగిన దారుణ అమానుష హత్యను ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ, నిరసన కార్యక్రమం చేపట్టారు. బార్ అసోసియేషన్ పిలుపు మేరకు భద్రాచలం కోర్టు పరిధిలోని సీనియర్, జూనియర్ న్యాయవాదులందరూ ఉదయం నుంచే స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉండి, ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో సమావేశమైన న్యాయవాదులు, దివంగత ఖాజా మోయిన్‌ఉద్దీన్ చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ... ఖాజా మోయిన్‌ఉద్దీన్ దారుణ హత్య యావత్ న్యాయవ్యవస్థకే తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమించే న్యాయవాదులపై పగటిపూట ఇటువంటి దాడులు జరగడం అత్యంత విచారకరమన్నారు. ఇది యావత్ సమాజ రక్షణకే ఒక పెద్ద సవాల్ అని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు హద్దుమీరిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో



న్యాయాన్ని రక్షి ంచేవారే కరువవుతారని న్యాయవాదులకు వృత్తిగత రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే అసెంబ్లీలో కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టి చట్టరూపం తీసుకురావాలని, లేనిపక్షంలో యావత్ రాష్ట్ర న్యాయవాద లోకం ఏకమై విస్తృత స్థాయి పోరాటానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ దారుణ హత్యకు కారకులైన నేరస్తులను త్వరితగతిన పట్టుకుని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, బండారు అరుణ్ చంద్, అవులూరి సత్యనారాయణ, భజన సతీష్, ఎం.వి. రమ, సాధన పల్లి సతీష్, పాయం రవివర్మ, ఎస్.మల్లేష్, దాట్ల సంధ్య, బి. రామకృష్ణ, వి. రవితేజ, సౌజన్య, చందన, కొత్తపల్లి రాంబాబు, ఎం. శ్రీనివాస్, అరవింద్ తదితర న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## న్యాయ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి

### - ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు జీఎస్పీ వినతి

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం కేంద్రంగా ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,సోమవారం భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకట్రావుకు గోండ్వానా సంక్షేమ పరిషత్ రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సోందే వీరయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోందే వీరయ్య మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంత చట్టాలను రోజురోజుకీ ఈ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కావాలని, ఆదివాసి యువత కూడా న్యాయ విద్య నేర్చుకుంటే ఏజెన్సీ ప్రాంత చట్టాలపై యువకులకు గట్టిపట్టు ఉంటుందని,ఈ ప్రాంత చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు న్యాయ కళాశాల ఎంతో తోడ్పడుతుందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను అమలు చేసే దిశగా యువత న్యాయ విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఏజెన్సీలో రోజురోజుకి వలస గిరిజనేతరుల అరాచకాలు మితిమీరుతున్నాయని,వెంకటాపురం మండలంలో తల్లడి రాంబాబు కుటుంబం పై మే 18న ఇంటిపై గిరిజనేతరుల దాడి నిదర్శనమనీ అన్నారు.ఇలాంటి ఘటనలు మరిన్ని జరగకుండా ఉండాలంటే,ఆదివాసి యువత కూడా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని ఉద్యమాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు.మన ప్రాంతంలో విద్యావ్యవస్థ కూడా రోజురోజుకు కుంటి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో ఆదివాసి యువత విద్యారంగంలో రోజురోజుకీ వెనక పడుతున్నారని,ఆదివాసి యువత ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ చట్టాలపై శ్రద్ధ చూపాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చట్టాలు ఇంప్లిమెంట్ చేసే విధంగా చిత్తశుద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో కూడా ఈ డిమాండ్ ని లేవనెత్తాలని కోరారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని సొంది వీరయ్య,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వివరించారు.రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,సన్యాసి,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా పానుగంటి సమత శ్రీనివాస్

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త :

భద్రాచలం లయన్స్ క్లబ్ రానున్న 202627 లయన్స్ సంవత్సరానికి అధ్యక్షురాలిగా క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు పిన్నింటి కమల కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో సమతను నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించవలసిందిగా సభ్యులు కోరగా అందుకు ఆమె అంగీకరించారు. ఇదే క్రమంలో వ్యాపారవేత అనుగోజు నరసింహచారి కార్యదర్శిగా, టౌన్ భద్ర రెస్టారెంట్ బాధ్యులు పవన్ కుమార్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పానుగంటి సమత శ్రీనివాస్ మాట్లాడుతూ అధ్యక్షురాలిగా లయన్స్ క్లబ్ సీనియర్ల బాటలో నడిచి తాను, టీమందరము కలిసి క్లబ్ జిల్లాలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. క్లబ్బులోని మాజీ అధ్యక్షులకు,సభ్యులకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం ప్రెసిడెంట్ కమల కుమారి మాట్లాడుతూ తాను బాధ్యతలు వహించిన సంవత్సరంలో చాలా మంచి కార్యక్రమాలు చేశామని తెలిపారు. జూలై 1 నుంచి నూతన కార్యవర్గం బాధ్యతలు తీసుకుంటుందని ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్ పర్సన్ సోమరౌతు శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పరిమి సోమశేఖర్, సీనియర్ సభ్యులు బోనాల సూర్యనారాయణ,వాసు , క్రాంతి విద్యాలయం అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**వడదెబ్బను నివారించడానికి వేసవి చిట్కాలు పాటించాలి.**

**ప్రభాత వార్తతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి**

**డాక్టర్.నంద్యాల బాలకృష్ణ.**

ఏన్కూరు,మే 25, ప్రభాత వార్త

:మండలంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి..తమ ఆరోగ్యాన్ని కాపా డుకోవడం అత్యంత అవసరం.ఈ నేపథ్యంలో విపరీతంగా పెరుగుతున్న..

వేసవి తాపం..వడ దెబ్బకు గురి కాకుం డా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్.నంద్యాల బాల కృష్ణ ప్రభాత వార్తతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

**వడ దెబ్బ అంటే ఏమిటి ?**

వడ దెబ్బ లేదా..ఎండ దెబ్బ అంటే..ఎక్కువ ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కార ణంగా శరీరంలోని వేడిని నియంత్రించే విధానము విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడటం అన్నారు.చాలా వేడి అయిన వాతావరణము లేదా..చురుకై న పనులు వలన కలిగే అధిక వేడిని తట్టుకోలేనప్పుడు ఇది సంభవిస్తుందన్నారు.

**వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంటుంది?**

పిల్లలు..వృద్ధులు..వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు.అధిక శరీర శ్రమ చేసే వారిలో లే దా..ఎక్కువ గంటలు ఎండకు బహిర్గ తం అయ్యే వ్యక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు.అలానే కొన్ని రకములా గుండె లేదా..ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగుల కు..బీపీ ఔషధాలు యాంటిడి ప్రసెంట్స్ ఓవర్ ది కౌంటర్..దగ్గు..జలుబు..ఔషధాలు ఉపయోగించేవారు వడదెబ్బకు గురిఅయ్యే అవకాశాలు ఉన్నాయ న్నారు.

**వడ దెబ్బ కాదా అని ఎలా తెలుసుకోవచ్చు ?**

వడదెబ్బ తగిలిన వారికి కండరాల తిమ్మిరి..చెమట పట్టడం..విపరీతమైన బలహీనత..తలనొప్పి..వాంతి..అధిక హృదయ స్పందన కలిగి ఉంటారన్నారు.వడ దెబ్బ తగిలినప్పుడు ఏం చేయాలి?పై లక్షణాలలో దేనినైనా మీరు అనుమానించినట్లయితే తక్షణ కార్యచరణ ప్ర ణాళికను అనుసరించాలన్నారు.రోగి ని..నీడగా..చల్లగా ఉండే ప్రదేశానికి తర లించాలని..ప్రాధాన్యతగా ఇండోర్ లో ఉంచాలని..గందరగోళాన్ని తగ్గించ డానికి ఏదైనా అదనపు దుస్తులను తొలగించాలని..రోగి చుట్టూ గుంపులు గుంపులుగా ఉండకూడదని..ఒక వ్యక్తి మాత్రమే రోగికి సహాయంగా ఉండాలన్నారు.చల్లని షవర్..చల్లని నీటితో..స్పాంజ్ ఐస్ ప్యాక్ లు లేదా నుదురు మె డ శరీరాన్ని తడి టవల్ తో తుడవాలన్నారు.

వడ దెబ్బ నివారించడానికి ఏం చిట్కాలు పాటించాలి ?

వడదెబ్బను నివారించడానికి వేసవి చిట్కాలు పాటించాలన్నారు.వదులుగా ఉండే తేలికపాటి లేత రంగు దుస్తుల ను ధరించాలని..చల్లని ద్రవాలు త్రాగించాలని..నిర్జలీ కరణానికి గురి కాకుండా నిరోధించాలని..ఆల్కహాల్ ను నివా రించాలని..దోసకాయ..పుచ్చకాయ..దానిమ్మ..అరటి పండు వంటి పండ్ల ను ఆస్వాదించాలన్నారు.వేడి వాతా వర ణంలో తీవ్రమైన కార్య కలాపాలలో పాల్గొన రాదన్నారు.ఏరోటిక్ వ్యాయామాలకు బదులుగా తేలిక పాటి వ్యాయా మాలు..ఈత కొట్టడంలో పాల్గొనవచ్చు అన్నారు.ఆరు బయట ఉంటే నీడలో క్రమం తప్పకుండా విశ్రాంతి తీసు కో వాలని..తరచుగా ద్రవాలు త్రాగుతూ ఉండాలన్నారు.బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు..టోపీ లేదా తల కు కప్పుకునే ఉపయోగించాలి.వదులుగా ఉండే దుస్తులుతో పాటు..టోపీ సన్ గ్లాసెస్ ధరిం చి ఎండ వేడిమి నుంచి రక్షణ పొందాలన్నారు.వడ దెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లయితే అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకొని.. దగ్గరలో ఉన్న వైద్యులు వద్ద తక్షణ వైద్య సేవలు పొందాలన్నారు.ప్రతి గంటకు కనీసం ఒ క గ్లాసు నీరు కొబ్బరి నీ రు త్రాగాలని..తక్కువ వేడి సమయాలలోనే బయటకు వెళ్లాలని..ఉదయం 6:00 గంటల నుండి 10:00 గంటల మధ్య బయటకు వెళ్లొచ్చని..మధ్యాహ్నం 11:00 గంటల నుండి 5:00 గంటల వరకు ఇంట్లో ఉండాలని డాక్టర్ నం ద్యాల బాలకృష్ణ ప్రజలకు సూచనలు చేశారు.



## స్త్రీ శక్తి భవన శంకుస్థాపన లోసర్పంచ్ ఎంపీడీవో

కారేపల్లి మే 25 ప్రభాతవార్త

డ్వాక్రా మహిళలకు వ సమావేశాల నిర్వహించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మంజూరుచేసిన స్త్రీ శక్తి భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ పద్ధతి లో 8000 భవనాలకు శంకుస్థాపన చేయాగా,సింగరేణి మండలం భాగ్యనగర్ తండా లో రెండు భవనాలకు



ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ సర్పంచ్ బానోత్ హీరాలాల్, సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతు మహిళలకు అధిక ప్రాధన్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ, అని వారిని కోటీశ్వరులను చేయాలనే దీర్ఘకాల లక్ష ్యం తో ముందుకు వెళ్తుందని, తెలిపారు. ఈ భవనలు మహిళకీ చాలా ఉపయోగకరంగా ఉండి వారి సమావేశాలకు ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో సిసి రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్ ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు గాంధీ సుమ సంధ్య,, నాయకులు భీముడు నాయక్,రాందాస్, రాంచందర్,బాబు,అప్పారావు,సెర్ప్ సిబ్బంది గౌస్ పాషా మహిళాసంఘ బాద్యులుఅరుణ,బేగంకొనారి,నీలా బుజ్జి స్థలదాతలు శంకర్, బుజ్జి, పంచాయితీ సిబ్బంది రాందాస్ హేంచంద్,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

కారేపల్లి మే 25 ప్రభాతవార్త

సింగరేణి మండలం రేగులగూడెంగ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి



బోయిన రామకోటి మాతృమూర్తి వెంకటమ్మ సోమవారం మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు భౌతిక కాయానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య రేగుల గూడెం పంచాయితీ సర్పంచ్ ఈసం మోతే వీరస్వామి గేటు కారేపల్లి సర్పంచ్ కోసం ఎల్లయ్య రేగుల గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు పిట్టల మధు అడపా కోటేశ్వరరావు రెడ్డివనే సత్యనారాయణ లు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి మే 25 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోడ సెట్రామ్ నీలిమ ల కుమారుడు వివాహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులు సంజయ్, శ్రీవల్లి లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, అజ్మీర నాగేంద్ర, గిరిజన నాయకులు అజ్మీర శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా సీసీ రోడ్డు నిర్మాణం కోసం చేస్తున్న పనుల పై చర్యలు చేపట్టండి

నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామ పంచాయితీ అనుమతి లేకుండానే నివాసాల మధ్య గల రోడ్డు పై కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రే మట్టి పోసి సీసీ రోడ్డు వేయించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే నిలిపి వేసి అట్టి వారి పై చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి గ్రామం కు చెందిన నంచర్ల దేవీప్రసాదు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావుకు ఫిర్యాదు చేశారు. అలాగే, నివాసాల మధ్య ఇబ్బందికరంగా ఉన్న ఫెర్టిలేజర్ దుకాణం ను వెంటనే తొలగించాలని ఆయన తన ఫిర్యాదు లో పేర్కొన్నారు.



## గాలి దుమారానికి లేచిన రేకుల ఇల్లు

## నిరాశ్రయులైన నాలుగు కుటుంబాలు

కారేపల్లి మే 25 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో గల గోవింద్ తండా గ్రామంలో సోమవారం సాయంకాలం సమయంలో గాలి దుమారం ప్రభావంతో రేకుల ఇల్లు లేచిపోయి నిరాశ్యులయ్యారు. గత నాలుగు రోజులుగా తీవ్ర ఎండ వేడిమి ప్రభావంతో అల్లాడుతున్న తరుణంలో ఉరుములతో గాలి దుమారం తీవ్రంగా రావడంతో మాదారం పరిసరాల్లో ప్రజల తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. గోవిందు తండా గ్రామంలో బర్మావత్ శిరీష ఆంగోత్ క్రాంతి పాల్ తీయ వీరుకు చెందిన ఇండ్ల పై కప్పు సిమెంట్ రేకులు పడిపోయాయి.. గాలి దుమారం తో పాటు ఓ మోస్తారు వర్షం కురుస్తుంది. ఇటీవలే పది రోజుల క్రితం తీవ్ర గాలి దుమ్ము ప్రభావంతో ఇండ్ల రేకులు లేచిపోవడంతో పాటు 20 విద్యుత్ స్తంభాలు పడిపోయి రెండు రోజులకు పైగా విద్యుత్ సరఫరా లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఘటన మరిచిపోక ముందే మరోమారు గాలి దుమారం రావడం తో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# పనికిరాని సిగ్నల్స్‌తో గాల్లో ట్రాఫిక్ నిబంధనలు

**- జీబ్రా క్రాసింగ్‌లు లేక ఇబ్బందులు**

పాల్వంచ, మే 25,(ప్రభాతవార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ అస్తవ్యస్తంగా మారింది.రోహిణి కార్తె ప్రారంభమైన నేపథ్యంలో తీవ్ర ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా,సిగ్నల్స్ పనిచేయకపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.అదేవిధంగా సిగ్నల్స్ ఏర్పాటు చేసినప్పటికీ, పాదచారులు రోడ్డు దాటేందుకు అవసరమైన జీబ్రా క్రాసింగ్‌లు లేకపోవడం,భద్రతా ఏర్పాట్లు సక్రమంగా చేయకపోవడంపై స్థానికులు,వాహనదారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే స్పందించి సిగ్నల్స్ మరమ్మతులు చేపట్టి,జీబ్రా క్రాసింగ్‌లు మరియు ఇతర రహదారి భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.






# నవభారత్ సమీపంలో రోడ్డు ప్రమాదం..

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**

పాల్వంచ, మే 25,(ప్రభాతవార్త :
పాల్వంచ పట్టణంలోని నవభారత్ ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న ప్రభాత్ కుమార్‌తో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులకు ప్రాథమిక సహాయం అందించారు.అనంతరం 108 అంబులెన్స్ సాయంతో గాయపడిన ఇద్దరినీ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.

# పాల్వంచలో గంటపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాల్వంచ, మే 25,(ప్రభాతవార్త):
పాల్వంచ పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో మంగళవారం (మే 26) ఉదయం గంటపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 33/11 కేవీ సీతారాంపట్నం విద్యుత్ ఉపకేంద్రంలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల (శిగిళ్ళి) సామర్థ్య పెంపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వెల్లడించారు.ఈ విద్యుత్ అంతరాయం పాత పాల్వంచ, గాంధీనగర్, సీతారాంపట్నం, నవభారత్, ఎర్రగుంట, శేఖరం బంజారా, మంచికంట నగర్, అయ్యప్పనగర్, పాలకోయ తండా, జగ్గు తండా తదితర ప్రాంతాల్లో ఉండనున్నట్లు పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని పాల్వంచ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోరారు.

# ఏరియాలో ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్

**- టీ షర్టులు పంపిణీ చేసిన ఏరియా జీఎం**

రుద్రంపూర్, మే 25 (ప్రభాతవార్త):





డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుండి నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ సోమవారం విజయవంతంగా ముగిసింది. 25 రోజుల పాటు కొనసాగిన ఈ క్యాంప్ ముగింపు కార్యక్రమం రుద్రంపూర్‌లోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ జి.ఎం షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన కోచ్లతో రామవరం, 3 ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్, రుద్రంపూర్ అండ్ గౌతంపూర్, పివిఎన్ఆర్ కాలనీ సత్తుపల్లి లల్లో ఫుట్ బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, హాకీ, కిక్ బాక్సింగ్ వంటి క్రీడల్లో ఎంతో మంది పిల్లలు శిక్షణ తీసుకున్నారని అన్నారు. చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని, ఆరోగ్యంగా ఉంచటమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. నైపుణ్యంతో క్రీడలలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఇక్కడ చాలా మంది పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి ఉందని వారందరికి తగిన చేయూత, ప్రోత్సాహాన్ని సింగరేణి అందిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ తెలియజేశారు. అనంతరం క్యాంప్ లో పాల్గొన్న చిన్నారులకు వారికి టీషర్ట్ పార్ట్ లు పంపిణీ చేశారు. అదేవిధంగా కోచ్ లకు చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు, ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డివైపీఎం హరీష్, సీనియర్ పిఓ, మజ్జి మురళి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, (ఏఐటియుసి)అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భీముడు, జనరల్ క్యాప్టెన్ బన్ను, కోఆర్డినేటర్ సాగర్, ఇతర అధికారులు కోచ్ లు, పిల్లలు, పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసానికై అందమైన చేతిరాత..

**- తలరాతను మార్చే చేతిరాత...**

**- కాలిగ్రఫీ వైపు విద్యార్థుల పరుగులు....**

**- నిపుణురాలు హిమబిందు..**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 25 (ప్రభాతవార్త):





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కూలీలైన్ ప్రాంత నివాసి అయిన కె.హిమబిందు చిన్ననాటి నుండి కాలిగ్రఫీ పట్ల ఆసక్తి ఏర్పరచుకొని తమ గమ్యం వైపు అడుగులు వేస్తూ, కాలిగ్రఫీలో హైదరాబాద్ లోని ప్రముఖ విద్యా సంస్థల్లో,కాలిగ్రఫీ పట్టా అందుకొని జిల్లాలోని కూలీ లైన్, నివాసంలో నికోలస్ కాలిగ్రఫీ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించి ,ఎంతోమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఈ యొక్క కాలిగ్రఫీని అభ్యసింప చేస్తూ ,పలువురి మన్ననలను పొందుతుంది హిమబిందు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలిగ్రఫీ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయంటూ మన తలరాతను మార్చేది కేవలం చేతిరాతయని, విద్యార్థులు భవిష్యత్తులో వారి లక్ష్యాలను చేరుకోవాలన్న నెరవేర్చుకోవాలన్నా, చేతిరాత ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని చెప్పారు. పేద విద్యార్థులకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా, కాలిగ్రఫీని నేర్పిస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తును చక్కదిద్దుకునే అవకాశాన్ని కాలిగ్రఫీ ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని, ఈ సందర్భంగా హిమ బిందు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో కాలిగ్రఫీ వల్ల పలు ప్రయోజనాలు ఉండనున్నాయి. అందులో భాగంగా వేసవి శిబిరాలను ఏర్పాటు చేసి తద్వారా సుమారు 20 మంది విద్యార్థులను ,ఒక జట్టుగా ఏర్పాటు చేసి వారికి ఈ కాలిగ్రఫీలో శిక్షణ ఇస్తూ వారి యొక్క మానసిక స్థితిని మెరుగుపరచుకుంటూ పలు ప్రయోజనాలు పొందుతున్నారు విద్యార్థులు. ముఖ్యంగా (కాలిగ్రఫీ ) చేతిరాతను మెరుగుపరుస్తుంది, సాధన వల్ల అందమైన స్పష్టమైన చేతిరాత వస్తుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. అక్షరాలను జాగ్రత్తగా రాయడం వల్ల దృష్టి, ఏకాగ్రత మెరుగవుతుందన్నారు. మనసుకు ప్రశాంతత లభిస్తుందని, నెమ్మదిగా కళాత్మకంగా రాయడం ఒత్తిడిని తగ్గిస్తుంది.సృజనాత్మకతను పెంచుతుందని అన్నారు. కొత్త అక్షర శైలులు, ఆకృతి, మంచి ఆలోచనలను పెంచుతాయని, సహనాన్ని పెంపొందిస్తుందని, చేతి కదలికల లో నైపుణ్యం మెరుగవుతుందని స్పష్టం చేసారు. అందమైన రాతను చూసి ఆనందం, నమ్మకం పెరుగుతుందని, అలంకరణ, కళలో ఉపయోగపడుతుందని, ఆహ్వాన పత్రాలు, గ్రీటింగ్ కార్డులు, పోస్టర్లు, కళాకృతుల్లో కాలిగ్రఫీ ఉపయోగిస్తారు. తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చని అన్నారు. మరిన్ని వివరాలకు 8008693494 సంప్రదించవచ్చని తెలిపారు.

# క్రీడలు కూడా అవసరమే...

**- పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా భాగమే...**

**- ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంపు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 25 (ప్రభాతవార్త):






సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ప్రకాశం స్టేడియంలో సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు/కరాటే, డ్రాయింగ్ తదితర వివిధ క్రీడా విభాగాలలో ఏప్రిల్ 27 నుంచి మే 21 వరకు జరిగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జీఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏజీఎం మురళీధర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి, సృజనాత్మ కు,శారీరక ధృడత్వానికి క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇందుకై సింగరేణి సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న ఈ క్రీడలను ఎప్పుడు ఆడుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న 350 మంది పిల్లలకు సర్టిఫికెట్ల తో పాటు స్పోర్ట్స్ ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ సెక్రటరి ఆర్.కేశవరావు, డివై.పిఎం స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరి కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, వెల్ఫేర్ పిఎ వరప్రసాద రావు, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామినేని రామారావుని హత్య చేసిన హంతకులను తక్షణమే అరెస్టు చేయాలి..

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బృందం..
- సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి..
- నిందితులను తక్షణమే అరెస్టు చేపిస్తామని సీఎం హామీ...



**చింతకాని ప్రభాతవార్త మే 26:**



సిపిఎం రాష్ట్ర నేత పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకత్వ బృందం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించారనీ వారు తెలిపారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం, జిల్లా నాయకత్వం, సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం ఈ వినతి పత్రం అందజేశారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావును పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కాండ్ర పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తోపాటు మరికొంతమంది గుర్తి తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి 31 అక్టోబర్ 2025 అత్యంత దారుణంగా హత్య చేశారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. సామినేని రామారావు బతికి ఉంటే పాతర్లపాడులో సిపిఎం ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన పైన పేర్కొన్న వారు కుట్రపన్ని అత్యంత కిరాతకంగా హత్య చేశారని వివరించారు. రామారావు హత్య జరిగి నేటికీ ఏడు నెలలు అవుతుందని పేర్కొన్నారు. తన భర్తను హత్య చేసిన వారిని తాను స్వయంగా చూసి వారి పేర్లు కూడా చెప్పి చింతకాని పోలీస్ స్టేషన్ లో సామినేని రామారావు భార్య స్వరాజ్యం పిటిషన్ ఇచ్చారని తెలిపారు. కానీ పోలీసుల నేటి వరకు సామినేని రామారావు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయలేదని పేర్కొన్నారు రామారావు నిస్వార్థ ప్రజానాయకుడని తెలిపారు. పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లు ఏకగ్రీవ సర్పంచిగా పనిచేశారని, ఆయన సతీమణి స్వరాజ్యం ఒకసారి సర్పంచ్ గా పని చేశారని తెలిపారు. పేదలకు సొంత స్థలాన్ని ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర రామారావుదని తెలిపారు. సిపిఎం జిల్లా, రాష్ట్ర నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. సుమారు 50 సంవత్సరాలు పాటు సిపిఎం లో, ప్రజా సంఘాలలో పని చేశారని తెలిపారు. పేదలు, రైతుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారు అన్నారు. గత కొంతకాలంగా పాతర్లపాడులో రామారావు ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని, ఇది సహించలేని సంఘ విద్రోహ శక్తులు ఆయన ఉంటే మనుగడ సాగదని భావించి కుట్ర చేసి హత్య చేశారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. రామారావుని హత్య చేసిన హంతకులను, కుట్రకు పాల్పడిన వారిని అరెస్టు చేసి చట్టా రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టీ జ్యోతి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మల్లు లక్షి ్మ, తీగల సాగర్ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు లు తదితరులు ఉన్నారు.

# పందిళ్ళపల్లిలో ఘనంగా ముగిసిన 15 రోజుల వేసవి శిబిరం...

**చింతకాని ప్రభాతవార్త మే 26 :**




స్థానిక పాఠశాలలో గత 15 రోజులుగా ఎంతో ఉత్సాహంగా సాగిన వేసవి శిబిరం (సమ్మర్ క్యాంప్) ముగింపు వేడుకలు ఘనంగా సోమవారం జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (బీ.లీ) దొండపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎన్. శ్రీనివాస్ పర్యవేక్షణలో (సూపర్విజన్) ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఎస్. రామారావు పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. గత 15 రోజులుగా విద్యార్థులకు చదువుతో పాటు యోగా, జూడో, స్కిప్పింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, బ్యూటీషియన్ కోర్సు, డ్రాయింగ్‌లతో పాటు బేసిక్ సైన్స్, మ్యాథ్స్, సోషల్ వంటి అన్ని అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ యాక్టివిటీస్ అన్నీ పిల్లల్లో మోటివేషన్ పెంచడానికి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. అదే ఉత్సాహంతో వచ్చే ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలనీ ఎంఈఓ రామారావు తెలిపారు ఈ ఏడాది విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, 564 మార్కులతో మండలంలోనే ద్వితీయ స్థానం సాధించి పందిళ్ళపల్లి స్కూల్ సరికొత్త రికార్డు సృష్టించిందని అభినందించారు. వచ్చే విద్యాసంవత్సరంలో కూడా ఇదే రకమైన ప్రతిభను కనబరచాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందుతుందని, కాబట్టి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, సర్పంచ్ సహకారంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను (ఎన్‌రోల్‌మెంట్) మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమానికి మా పూర్తి సహకారంఉంటుందని సర్పంచ్ వత్సవాయి పద్మావతిఅన్నారు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా 'బడిబాట' కార్యక్రమంలో తాము చురుగ్గా పాల్గొని, తల్లిదండ్రులను చైతన్యపరుస్తామని తెలియజేశారు. ఈ ముగింపు వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అంతా పాల్గొని, విద్యార్థులు కొత్త విద్యాసంవత్సరంలో పాటించవలసిన పలు కీలక సూచనలు, నియమాలను వివరించారు. శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

# రాజకీయ నాయకుని అండతో రెచ్చిపోతున్న చేపల కాంట్రాక్టర్

- కలకోట చేపల సొసైటీలో నకిలీ సభ్యులను అధికారులు తొలగించేనా?
- నకిలీ సభ్యులతో తూములను గుత్తేదారు.. పగలగొట్టిస్తున్న.. ఇరిగేషన్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు?

**బోనకల్, ప్రభాతవార్త:** కలకోట హరిజన మత్య పారిశ్రామిక సహకార సంఘం (వి49)మీద కన్నేసిన గుత్తేదారు స్థానిక రాజకీయ నాయకుని అండ చూసుకుని రెచ్చిపోతున్నాడని కాంట్రాక్టర్ కూడా ఆయన పార్టీ కాబట్టి అతని పని సులువు అవుతుందని ప్రజలు బాహాటంగా చర్చిస్తున్నారు, రైతులకు అండగా ఉండాల్సిన నాయకులు గుత్తేదారినిచేపల కాంట్రాక్టర్ను.సపోర్ట్ చేయడం వలన ప్రతి సంవత్సరం చెరువులో నీరు నిల్వ లేకుండా చేస్తున్నారని, నీటిపారుదల అధికారులను మేనేజ్ చేసి నకిలీ సభ్యుని పర్యవేక్షణలో చెరువు అలుగు పగలగొట్టి నీరు తీయించి మరలా అదే కాంట్రాక్టర్ చేత అలుగు కట్టిస్తున్నారని రైతులు చర్చించుకుంటున్నారు,తద్వారా రైతులు రెండో పంట వేసుకోవడానికి వెనకంజ వేస్తుండటం అందరికీ తెలిసిన విషయమే,ఈ పెద్ద చెరువు కింద సుమారు 1600 వందల ఎకరాల సాగు విస్తీర్ణంలో ఉంది, రైతుల ప్రయోజనాలను కాపాడవలసిన రాజకీయ నాయకులు గుత్తేదారుకు సహకరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు, పెద్ద చెరువును పర్యవేక్షి ంచాల్సిన ఇరిగేషన్ రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే నేడు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, సొసైటీ సభ్యులకు కేవలం చేప పిల్లలను పెంచుకోనే అనుమతి మాత్రమే ఉందని, చెరువులో నీరు, మట్టి,కట్ట, అన్ని సంరక్షి ంచాల్సిన బాధ్యత వివిధ విభాగాల అధికారుల మీదే ఉంది, కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పట్ల స్థానిక రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**- పడమటి వాగు దగ్గర్లో చెరువు శిఖం ఆక్రమణ**

పడమటి వాగున ఆనుకుని ఉన్న ప్రాంతంలో ప్రభుత్వ చెరువును రైతుల పేరున కొందరు దళారులు ఆక్రమించి చెరువు కట్టలు పోయించి కొత్త చెరువులను ఏర్పాటు చేసి చేపల పెంపకం చేస్తుండడం పట్ల స్థానిక మత్స్యకారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, చెరువు శిఖం భూములను చేపల పెంపకం కోసం ఏలూరుకు చెందిన గుత్తేదారులకి లీజుకి ఇచ్చారని కొందరు ప్రభాతవార్త దృష్టికి తెచ్చారు, ఈ గుత్తేదారులు సాంప్రదాయ పద్ధతుల్లో చేపల పెంపకం చేయకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా సుదూర ప్రాంతం నుంచి కుళ్ళిపోయిన వ్యర్థాలను డీసీఎం లలో తీసుకువచ్చి చేపలకు మేతగా వేయటం వల్ల, స్థానిక వనరులు కలుషితం అవుతున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు,ఇంకొందరు ప్రభుత్వ చెరువు శిఖం సరిహద్దులోని నీటి ముంపు ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తూ అడ్డదారులలో పొలాలు పట్టాలు పొందారని,ఆక్రమించిన చెరువు శిఖాలకు రెవిన్యూ అధికారులు పట్టాలు ఎలా మంజూరు చేశారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు,చేపల సొసైటీ సభ్యులలో అనర్హులను తొలగించాలికలకోట హరిజనమత్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లాలో ఏకైక షెడ్యూల్ క్యాస్ట్ కు చెందినది ఇందులో అర్హత కలిగిన సభ్యులు సగం మందే ఉన్నారన్నది జగమెరిగిన సత్యం,వికలాంగులు పెన్షన్ , వృద్దులు పెన్షన్ తీసుకొనేవారు, మీ సేవ నిర్వాహకుడు, ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు ,వాస్తవానికి సొసైటీలో సభ్యత్వం పొందాలంటే స్థానిక నివాసితోపాటు ఈత కొట్టడం,తెడ్డు లేదా పడవ తోలడం,వలలు వేయడం, వలలు అల్లికలాంటి నైపుణ్యాల అవసరం, వారి నైపుణ్యాలను కెమెరాలో భద్రపరచాలి,కానీ ఉన్న వారిలో చాలామందికి వల వేయటం, వలలు అల్లడం లాంటి నైపుణ్యాలు లేవని ఇంకొంతమందికైతే ఈత కొట్టడమే రాదని, అయినప్పటికీ వారు సొసైటీలో సభ్యులుగా కొనసాగుతున్నారని వీరి వల్ల అసలైన సభ్యులకు నష్టం వాటిల్లుతుందని, కొత్త సభ్యత్వాల నమోదు సమయములో కూడా స్థానిక జిల్లా మత్స్యశాఖ అధికారి ఈ నకిలీ సభ్యునికి వీడియో షూటింగ్ కాంట్రాక్టు ఇవ్వడం కోసమెరుపు, ఇప్పటికైనా జిల్లా మత్యశాఖ అధికారులు, కలకోట హరిజనమత్య పారిశ్రామిక సహకార సంఘం మీద తగు విచారణ జరిపించి నకిలీ సభ్యులను, మీసేవ నిర్వాకుణ్ణి సభ్యత్వం నుండి తొలగించి అర్హత కలిగిన వారికి నూతన సభ్యత్వాలు ఇప్పించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ను పలువురు అర్హులైన యువత అభ్యర్థించారు.




# కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులకు ఘన సన్మానం

**ఇల్లందు అర్బన్, మే 25, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ఇల్లందు పట్టణ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, మండల అధ్యక్షుడు మండల రాము మహేష్‌లకు సోమవారం సాయంత్రం ఇల్లందులోని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి సత్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జే. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, పిట్ సెక్రటరీ బాబురావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్, పిట్ సెక్రటరీ కోసూరు సత్యనారాయణ, పిట్ సెక్రటరీ మధు, ఓవర్మన్ ప్రభాకర్, బ్రాంచ్ సెక్రటరీ రాచకొండ రాజయ్య, ఐఎన్టీయూసీ అసంఘటిత జిల్లా నాయకులు బత్తుల వెంకటనారాయణ, షౌకత్ జానీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కోడిసెలకుంటలో తప్పిన అగ్ని ప్రమాదం..!

- అప్రమత్తమైన గ్రామస్తులు



**మణుగూరు, ప్రభాతవార్త, మే 25:** మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కోడిసెలకుంట గ్రామంలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం తృటిలో తప్పింది. ఆ గ్రామం పక్కన ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా గ్రామం వైపు రావడంతో గ్రామస్తులు అందరూ భయాందోళనకు గురయ్యారు. ఇదే సమయం లో గాలి వేగానికి మంటలు మరింత ఉధృతంగా మారి గ్రామం దిశగా దూసుకువచ్చాయి. ఈ మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై బకెట్లు, మోటార్ల సహాయంతో నీరు చల్లి మంటలను అదుపులోకి తెచ్చి నట్లు తెలిపారు. గ్రామస్తుల సమయస్ఫూర్తి, ఐక్యత వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని,మంటలు మరింత వ్యాపించి ఉంటే ఇళ్లు, పశువులు, వ్యవసాయ భూములకు భారీ

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, మే 25 ప్రభాతవార్త:** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2న జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేడుకలు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ, కుర్చీలు, ధ్వని వ్యవస్థ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖలు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. రాష్ట్ర



అవతరణ దినోత్సవ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# గిరిజనులను వేధిస్తున్న తహసీల్దార్

**- కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టానుసారం..**

**- అధికారి తీరుపై కలెక్టర్‌కి ఫిర్యాదు...**

**- సాగుకు అడ్డుపడుతున్న అధికారులు, రాజకీయ నాయకులు..**

**లక్ష్మీదేవిపల్లి, మే 25 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, గట్టుమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ సీలింగ్ భూములకు సంబంధించిన వివాదంలో స్థానిక లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ వ్యవహారశైలిపై జిల్లా కలెక్టర్ కి బాధిత పట్టాదారులు, గిరిజన రైతులు ఫిర్యాదు చేసారు. న్యాయస్థానాల స్పష్టమైన ఉత్తర్వులు ఉన్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ తహసీల్దార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గట్టుమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 112, 113, 114, 115, 116 లోని 72 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని 2007 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నిరుపేద, నిరుద్యోగ గిరిజనులైన 24 మంది ఆదివాసీలకు పట్టాలు జారీ చేసి, పంచనామా నిర్వహించి స్వాధీనపరిచింది. నాటి నుండి నేటి వరకు ఆయా భూముల్లో సదరు పట్టాదారులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూములకు సంబంధించి గౌరవ తెలంగాణ హైకోర్టు (డబ్ల్యూపి నంబర్.6423 ఆఫ్ 2026), కొత్తగూడెం గౌరవ ఎజెన్సీ డివిజనల్ అధికారి వారి కోర్టు (ఎల్టీఆర్ కేసు నెం. 15/2016/ఎల్డీపీ), భద్రాచలం గౌరవ ప్రభుత్వ అదనపు ఏజెంట్ కోర్టులు (సీఎంఏ నెం. 29/2018 సీఎంఏ నెం. 4/2018 టు సీఎంఏ నంబర్.11/2017) గిరిజన పట్టా రైతులకు అనుకూలంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. సదరు భూములపై గాని, పట్టాదారులపై గాని ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోరాదని కోర్టులు స్పష్టం చేశాయి.



అయినప్పటికీ, గట్టుమల్ల గ్రామానికి చెందిన ముగ్గురు నాన్‌ట్రైబల్స్ (చెరుకుమల్లి కృష్ణ, చెరుకుమల్లి వెంకట నర్సయ్య, చెరుకుమల్లి చిన్న నాగేశ్వరరావు) అధికార పార్టీకి చెందిన కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నకిలీ పత్రాలను సృష్టించారని బాధితులు ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి మండల తహసీల్దార్, వారి కార్యాలయ సిబ్బంది సహకారంతో.. సదరు సాగు భూములను సర్వే చేయాలనే సాకుతో తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా, పంట ఉత్పత్తులను సేకరణ చేయనీయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోయారు. కోర్టుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, గిరిజన రైతుల పొట్టగొట్టే విధంగాఅలా వ్యవహరిస్తున్న లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ తీరుపై, అలాగే నకిలీ పత్రాలతో వేధిస్తున్న నాన్‌ట్రైబల్స్ పై తగిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ని కోరారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు సమర్పించనున్నట్లు బాధిత గిరిజన రైతులు ఒక ప్రకటనలో తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బాధిత గిరిజన పట్టాదారులు పూణ్నె నాగేశ్వరరావు, కుంజ లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, పడిగ సీతయ్య, శెట్టిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న బహిరంగ వేలం పాట...

**కొత్తగూడెం క్రైమ్, మే 25 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈనెల 30వ తారీఖున పోలీస్ వాహనములకు సంబంధించిన పాత టైర్లు, పాత బ్యాటరీలు, వాహన విడిభాగాలను హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ.సుధాకర్ రావు ప్రకటనలో తెలిపారు. వేలంపేటలో పాల్గొనడానికి ఆసక్తిగలవారు 30వ తేదీ ఉదయం 9 గంటలకు హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకోవాల్సిందిగా కోరడమైనది, వేలంపాటలకు సంబంధించిన వివరములు తెలుసుకోవడానికి ఎంటీఓ ఫోన్ నెంబర్: 8712682145 కు సంప్రదించగలరని కోరారు.

# నాలుగో రోజుకు చేరిన గ్రామ సంస్థల సహాయకుల నిరవధిక సమ్మె

**- డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు**

**- కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**- సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**పాల్వంచ ,మే 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఐకేపీ గ్రామ



సంస్థల సహాయకులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. గ్రామ సంస్థల సహాయకుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ఆందోళనకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు ప్రకటించారు.కనీస వేతనం,ఉద్యోగ భద్రత,పదోన్నతులు,బీమా సౌకర్యాలు తదితర డిమాండ్ల సాధన కోసం సహాయకులు ఆందోళన బాట పట్టారు.గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల నిర్వహణ,పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమకు తగిన వేతనం,గుర్తింపు లభించడం లేదని గ్రామ సంస్థల సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అందుతున్న పారితోషికం జీవనోపాధికి సరిపోవడం లేదని,ఉద్యోగ భద్రత లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.తమ ప్రధాన డిమాండ్లలో నెలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించడం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులుగా గుర్తించి మానవ వనరుల విధానం అమలు చేయడం,అర్హులైన వారికి కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా పదోన్నతులు కల్పించడం,రూ.20 లక్షల సాధారణ,ఆరోగ్య బీమా సౌకర్యం అందించడం,ట్యాబ్లెట్లు మంజూరు చేయడం,పెండింగ్‌లో ఉన్న జీవో నెం.58ను అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ డిమాండ్లపై జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే సమ్మె నోటీసు అందజేసినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ సంస్థల సహాయకుల సేవలకు తగిన గౌరవం,గుర్తింపు,వేతనం కల్పించాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల ప్రభాకర్ కోరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతావత్ శరత్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇర్పా పవన్,గౌరవ అధ్యక్షుడు గజెల్లి భీమేష్ తదితరులు సమ్మె కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గ్రామ సంస్థల సహాయకుల డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ సంస్థల సహాయకులు కోరుతున్నారు.

# బాదావత్ తండా పంచాయతీలో విద్యార్థుల సన్మాన కార్యక్రమం

**చుంచుపల్లి, మే 25 ప్రభాతవార్త:** సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్కె నగర్ బాదావత్ తండా పంచాయతీ పరిధిలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, సత్ప్రవర్తనతో తల్లిదండ్రులకు మరియు గ్రామ పంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి గ్రామానికి గర్వకారణం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. గురువులు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కళ్యాణి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి,సీనియర్



సిటిజెన్ చల్లగుండ్ల కృష్ణయ్య,వెల్ఫేర్ సొసైటీ సత్యనారాయణ,లయన్స్ క్లబ్ కోనేరు నాగేశ్వరరావు, టీఎన్జీవో ప్రెసిడెంట్ రామారావు, తేరాల వీరభద్రం, బొమ్మిడి శ్రీకాంత్, పోతోజు గంగాధర్, కోటేశ్వరరావు, ప్రసాద్, నవత రాజేశ్వరరావు, సురేష్, విష్ణు తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా పోలీసులకు ఉపయుక్త సామగ్రి పంపిణీ

**పాల్వంచ,మే 25,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కల్పించేందుకు డీఎస్పీ సతీష్ ఆధ్వర్యంలో క్యాపులు,వాటర్ బాటిళ్లు, కాటన్ కర్చీఫ్‌లు,కూలింగ్ కళ్లజోళ్లను పంపిణీ చేశారు.వేసవి కాలంలో ట్రాఫిక్ నియంత్రణ,శాంతిభద్రతల నిర్వహణ వంటి విధుల్లో పోలీసులు గంటల తరబడి ఎండలో పనిచేస్తున్న నేపథ్యంలో వారి ఆరోగ్య పరిరక్షణకు ఈ సామగ్రిని అందజేశారు.పోలీసు సిబ్బంది ఆరోగ్యం,సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఎస్పీ సతీష్ సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ సతీష్,ఎస్సై నాగరాజు పాల్గొని పోలీసు సిబ్బందికి సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా సిబ్బంది



సేవలను అధికారులు అభినందిస్తూ,ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని కోరారు.

# రేపటి మహానాడు కార్యక్రమాన్ని విజవంతం చెయండి

**- ఖమ్మం జిల్లా టిడిపి ముఖ్య నేతల సమావేశంలో**

**డా.వాసిరెడ్డి రామనాథం**



**ఖమ్మం అర్బన్, మే 25(ప్రభాతవార్త):**
మే 27, 28న సప్తపది (ఏసి) ఫంక్షన్ హాల్ లో జరిగే మహానాడు కార్యక్రమం ను విజవంతం చేయాలని తెలుగుదేశం కన్వీనర్ డాక్టర్. వాసిరెడ్డి రామనాథం పిలుపు నిచ్చారు. సోమవారం తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హెడ్ హక్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులతో ఖమ్మం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.టిడిపి పార్టీ జిల్లా నాయకత్వం కలిసి ఈ నెల జరగబోయే 27, 28, తేదీలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది, ఇట్టి కార్యక్రమం ఖమ్మం నగరంలోని సప్తపది (ఏసీ) ఫంక్షన్ హాల్ వేదిక నిర్ణయించడం జరిగింది, అనంతరం మహానాడు సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కన్నుల పండుగగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కాపా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, వడ్డే విజయ్, వనమా వాసు, చేకూరి చలపతిరావు, తాతా సుధాకర్, ఆర్ ఎం వరలక్ష్మి, రామయ్య, గుత్తా సీతయ్య, మీగడ రామారావు, క్యాటం స్వామి, వాసిరెడ్డి భాస్కరరావు, మల్లెంపాటి అప్పారావు, మందడపు సుధాకర్, రావుట్ల సత్యనారాయణ, పెనుగొండ ఉపేందర్, కిలారు సురేందర్, రాయల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా ఖాదర్ బాబా ప్రమాణ స్వీకారం

**ఖమ్మం టౌన్, మే 25,(ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ఎం.డి ఖాదర్ బాబా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ సంస్థ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. నా ప్రమాణ స్వీకార మహోత్సవానికి అభిమానంతో వచ్చి నన్ను ఆశీర్వదించిన ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు, ప్రియతమ నాయకులు, కార్యకర్తలు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## బీహార్ వాసికి అన్నం అంత్యక్రియలు



**ఖమ్మం అర్బన్, మే 25(ప్రభాతవార్త):**
బీహార్ వాసికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.ఇటీవల డోర్నకల్ జిఆర్పి పరిధిలో డోర్నకల్ పాపడపల్లి రైల్వే స్టేషన్ల మధ్యల బీహార్ నుండి చెన్నై వైపు రాత్రిపూట ప్రయాణం చేస్తున్న వలస కూలి రైలు నుండి జారిపడి మృతి చెందగా రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరచి మృతుడి వద్ద దొరికిన ఆధారంతో బీహార్ రాష్ట్రం భోజ్పూరి జిల్లా అరహో గ్రామానికి చెందిన అరుణ్ పాస్వాన్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఈ రోజున బీహార్ నుండి ఖమ్మం చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహా పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వస్థలమైన బీహార్ రాష్ట్రానికి కుటుంబం పేదవారైనందున తీసుకుపోయే ఆర్థిక స్తోమత లేక మృతదేహాన్ని ఇక్కడే అంత్యక్రియలు చేయుటకు అన్నం ఫౌండేషన్ ని రైల్వే పోలీస్ ద్వారా సమాచారం ఇవ్వగా రైల్వే పోలీసులు కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం స్వాధీనం చేసుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో మల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు.

## సాయి ఎక్సలెంట్ పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 25:**



మండల కేంద్రంలోని సాయి ఎక్సెలెంట్ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిజిటల్ తరగతులు ప్రారంభించడం జరిగిందని పాఠశాల ఇంచార్జ్ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం డిజిటలైజేషన్ చేయడం జరిగిందన్నారు. పల్లె,పల్లెకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో నూతన విద్యా సంవత్సరానికి ముందడుగు వేసే భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థతో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు విని నేర్చుకోవడం కంటే చూసి నేర్చుకోవడం ద్వారా ఎక్కువ గుర్తుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సభీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, కళ్యాణి, ప్రశాంతి, అరుణ, సౌజన్య, హైమావతి, శాంతమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మే 25, (ప్రభాతవార్త):**
ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన కంచపోగు సురేష్ తన కుమారుడు అభిషేక్ కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, అల్లిపురం గ్రామానికి చెందిన పి.భవాని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఆంజనేయులు తన తాతగారికి సర్వే నెంబర్ 30 లో 9 ఎకరాల 38 గుంటలు భూమి ఉందని, అందులో నాలుగు ఎకరాల 38 గుంటల భూమి వేరే వ్యక్తి మీద పట్టా అయిందని అది రద్దు చేసి తమ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయూ) నూతన జిల్లా అధ్యక్షుడు జే.వి.రత్నంకు సన్మానం

**- సన్మానించిన సీతారామ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమణారెడ్డి**



**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త:**
టియు డబ్ల్యూ జే ( ఐజేయూ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షుడు జాగు వెంకటరత్నంను సోమవారం సీతారామ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి.వి.రమణారెడ్డి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ... సీతారామ ప్రెస్ క్లబ్ నుంచి జిల్లా అధ్యక్షుడు స్థాయికి చేరిన జాగు వెంకటరత్నం ను అభినందించారు. ఇందుకు కృషి చేసిన క్లబ్ సభ్యుల సేవలను కొనియాడారు. అనంతరం జాగు వెంకటరత్నం మాట్లాడుతూ.. తన నియామకానికి అహర్నిశలు శ్రమించిన క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అపార అనుభవం గల బివి రమణారెడ్డి సలహా, సూచనల మేరకు యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని, క్లబ్ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ లోని ప్రతి ఒక్కరికి న్యాయ సహాయం అందేలా లీగల్ సెల్ ను ఏర్పాటు చేయనున్నట్లు, అదేవిధంగా ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుంటానని, చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అనే భావన లేకుండా సమాన సామరస్యానికి దోహదపడతానని అన్నారు. యూనియన్ సభ్యులందరికీ ప్రత్యేక ఐడి కార్డులు ఇవ్వనున్నట్లు, త్వరితగతిన డివిజన్, టౌన్ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ప్రధానంగా అక్రిడేషన్ల విషయంలో రాజీలేని పోరాటానికి పూనుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ క్లబ్ కార్యదర్శి సోమరౌతు శ్రీనివాసరావు, కోశాధికారి యడమకంటి దుర్గారెడ్డి, సత్య ఆనంద్, ఈసీ మెంబర్లు యర్రంశెట్టి కృష్ణ,దిలీప్, రంజిత్, కిరణ్, కాటా సత్యం, శ్రీశ్రీ, సభ్యులు వెంకట్, మదార్, లక్ష్మీ నరసింహారావు, శివ, జగన్, ప్రదీప్, మున్నా, సతీష్ కుమార్,విమల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంతో ఉత్సాహంగా...

## - టీసీపీఎల్ టీ 20 సీజన్1 సెలక్షన్ ట్రయిల్స్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 25:**



మణుగూరు పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్(సింగరేణి గ్రౌండ్) వేదికగా టీఐసీఎఫ్ ( హైదరాబాద్ ) వారి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఛాంపియన్స్ లీగ్ ( టీసీపీఎల్ టీ 20 ) సీజన్1 ఉమ్మడి ఖమ్మం జిల్లా ( ఖమ్మం లయన్స్ ) జట్టు కోసం సెలక్షన్ ట్రయిల్స్ నిర్వహించారు. ఎంతో ఉత్సాహంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఈ సెలక్షన్ కు ఉమ్మడి ఖమ్మం జిల్లా



నలుమూలల నుండి క్రీడా కారులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్స్ లెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ ఛైర్మన్ యూసఫ్ షరీఫ్, విశిష్ట అతిధులుగా మణుగురూ ప్రెస్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ పిండిగ. వెంకట్ , ప్రెస్ క్లబ్ మాజీ సెక్రెటరీ మారుతి. శ్రీనివాస్ హాజరు అయ్యారు. ఈ సీజన్ 1 సెలక్షన్ ట్రయిల్స్ ప్రారంభించగా ఎస్ఏఆర్ క్రికెట్ అకాడమీ కోచ్, ఆర్గనైజయింగ్ సెలెక్టర్ గా సోలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నరసింహరావు ( సీనియర్ క్రికెటర్ ), రాజు (రాజు అకాడమీ కోచ్ ), తేజ (భద్రాద్రి అకాడమీ కోచ్) ఎంపిక నిర్వహించారు. ఈ కమిటీ ఆర్గనైజర్లుగా పాయం.ప్రవీణ్ కుమార్, సోలం అశోక్, తుడూమ్ సాగర్, వాగబోయిన సాయి, సుమన్ లు వ్యవహరించినట్లు నిర్వాహకులు తెలిపారు.




# దుమ్ము ధూళి నివారణకు చర్యలు తీసుకోవాలి

## - మణుగూరు ఏరియా పీ కేఓసి4 మేనేజర్‌కు వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 25:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 4 నందు విపరీతమైన దుమ్ము, ధూళి కాలుష్యం ఎగసి పడుతుందని నివారణ కు చర్యలు తీసుకోవాని కోరుతూ టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం మైన్ మేనేజర్ కే.వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, వనమా రామకృష్ణ ధారావత్ కృష్ణ, థామస్ కె. రమేష్ బాబు, వీర బాబు, శ్రీనివాస్, నవీన్



కుమార్, వినీత్ కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు అండగా సర్పంచులు

**పినపాక, ప్రభాతవార్త, మే 25:**

మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ విప్పలగుంపు గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పలువురు సర్పంచులు సోమవారం పరామర్శించారు. భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, జానంపేట సర్పంచ్ పూణెం ఉమామహేశ్వరి, పాండురంగాపురం సర్పంచ్ ఈసం భవతి, తోగూడెం సర్పంచ్ వెంకటేష్, పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, ఇ బయ్యారం సర్పంచ్ చందర్రావు, ఉప్పాక సర్పంచ్ బాబురావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నగదు సహాయంతో పాటు నిత్యావసర సామగ్రిని పంపిణీ చేసి అండగా ఉందామని భరోసా



కల్పించారు.

# పాఠశాలలో బోర్ ఏర్పాటు చేసిన సర్పంచ్

**పినపాక, ప్రభాతవార్త, మే 25:**

మండల కేంద్రం పినపాక గ్రామంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారానికి స్థానిక సర్పంచ్ అలివేలు బోరు ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బోర్ వేయించినట్లు సర్పంచ్ తెలిపారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ అలివేలు, ఉప సర్పంచ్ తిరుపతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్, పంచాయతీ సెక్రటరీ చంద్ర కుమార్ , స్థానిక



ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో వేసవి రక్షణ చర్య తీసుకోవాలి

## - ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాం గోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 25:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వేసవి పరిస్థితుల కారణంగా యాజమాన్యం వెంటనే రక్షణ చర్య తీసుకోవాల్సిన కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా జిఎం దుర్గ రామచందర్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ వేసవిలో ఎండల దాటికి కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వం తీవ్ర ఎండలు కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించి రక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పినా కంపెనీ పట్టించుకోవడంలేదని వెంటనే మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్ర వేసవి దృష్ట్యా పని గంటల సడ లింపుఇవ్వాలని బ్లాస్టింగ్ ఆపరేషన్ మధ్యాహ్నం 12 గంటల కల్లా పూర్తి చేయాలని మైన్ల



వద్ద కాంపౌండర్ లేక ఫస్ట్ ఐడీర్ నియమించాలని అన్నారు. మంచినీటి సరఫరా, కూల్ వాటర్, మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వర్కింగ్ ప్లేస్ లో కార్మికులకు అందుబాటులో ఉంచాలని, డ్యూటీ సమయంలో ఎండ ప్రభావంతో అలసిపోతున్న కార్మికులకు రెస్ట్ బ్రేక్స్ ఇవ్వాలని, షెడ్లు, రెస్ట్ షెల్టర్లు, మరియు ఇతర వేసవి రక్షణ చర్యలు అవసరమైన చోట ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ పి పుల్లారావు ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఏ సురేందర్, బి సురేందర్ రావు, పిట్ సెక్రటరీలు ఈసం శ్రీనివాసరావు, సాయి ప్రకాష్ చారి, గొప్ప సుధాకర్, చొప్ప సుధాకర్ పాల్గొన్నారు.

# పెన్షన్‌లు సరే - ప్రాణాల సంగతేంటి ?

## - పంచాయతీలలో బారులు తీరిన పెన్షన్ దారులు
## - మండుటెండలలో వృద్దులకు తప్పని తిప్పలు
## - అధికారులు లబ్ధిదారుల ఇంటికి వెళ్తారా వెళ్ళరా?

**పినపాక ప్రభాతవార్త:**

రోజురోజుకు ఎండలు పెరిగి 45 నుంచి 50 డిగ్రీలు నమోదు అవుతున్నప్పటికీ పంచాయతీల వద్ద వృద్ధులు మాత్రం తమ ఆసరా పెన్షన్ లో ఎక్కడ రద్దు అవుతాయో అని భయంతో ఎండలకు సైతం లెక్కచేయకుండా పంచాయతీలు వద్ద బారులు తీరుతున్నారు. అసలు పెన్షన్ రావడం రాకపోవడం దేవుడెరుగు ప్రాణాలు ఎక్కడా ఎండలకు గాల్లో కలిసి పోతాయో అని భయంతో ఆసరా పెన్షన్ దారులు భయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇచ్చే నేపథ్యంలో ఇప్పటికే పలు రకాల పెన్షన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల డేటాను తీసుకునే క్రమంలో వారి వద్ద నుంచి సంబంధిత పత్రాలతో పాటు లైవ్ సర్టిఫికెట్ సైతం తీసుకోవడానికి స్థానిక పంచాయతీలు వద్దకు రావాలని అధికారులు చెప్పడంతో 45 నుంచి 50 డిగ్రీలు ఉన్న ఎండలను సైతం లెక్కచేయకుండా పంచాయతీ కార్యాలయల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొన్నిచోట్ల కూర్చోవడానికి కుర్చీలు ఫ్యాన్లు మంచినీటి సదుపాయం లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 23 గ్రామపంచాయతీలో వృద్ధాప్య పెన్షన్ తీసుకునే లబ్ధిదారులు 1951, వితంతు పెన్షన్ తీసుకునే మహిళలు 1954, అంగవైకల్యం సంభవించి పెన్షన్ తీసుకునే లబ్ధిదారులు 385, నేతకాని పెన్షన్ తీసుకునే లబ్ధిదారులు ఒకళ్ళు మొత్తం 4,525 లబ్ధిదారుల నుంచి సంబంధిత పత్రాలను అధికారులు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి క్రమంలో వృద్ధులు వికలాంగులు వితంతు పెన్షన్ తీసుకునే లబ్ధిదారులు ఈ మండుటెండలలో తమ గ్రామాల నుంచి పంచాయతీ కార్యాలయానికి వచ్చి వారి వద్ద ఉన్న అధికారులు అడిగే పత్రాలు అందజేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. అప్పటివరకు వారు పంచాయతీ కార్యాలయం వద్దనే వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి సందర్భంలో కొన్ని పంచాయితీ కార్యాలయం వద్ద పెన్షన్ల లబ్ధిదారులకు అవసరమయ్యే ఏర్పాట్లు లేకపోవడంతో ఎండకు తాళలేక అప్పటికే అనారోగ్య సమస్యలు ఉన్న లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల, స్థానిక అధికారులు స్పందించి గ్రామాల్లో పెన్షన్లు తీసుకునే లబ్ధిదారుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి కావాల్సిన పత్రాలను తీసుకోవాలని కోరుతున్నారు. లేకుంటే తీవ్రమైన ఎండలకు వడగాలులకు వృద్ధులు వికలాంగులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. రోహిణి కార్తె ఎండలు మొదలైన నేపథ్యంలో పెన్షన్ దారులను ఇబ్బందులు గురి చేయకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

## - లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పత్రాలు తీసుకోవాలి
## - బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారుల నుంచి తీసుకుంటున్న పత్రాలను అధికారులే స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు రవి శేఖర్ వర్మ పలువురు సీనియర్ నాయకులు సోమవారం మాట్లాడుతూ పెన్షన్లు పొందే లబ్ధిదారులను అధికారులు కావాల్సిన పత్రాలను స్థానిక పంచాయతీ కార్యాలయానికి తీసుకురమ్మని చెప్పడం ప్రస్తుతం ఉన్న ఎండలకు, వడగాలులకు వారి ప్రాణాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ప్రస్తుతం ఉన్న ఎండలు 45 నుంచి 50 డిగ్రీలు ఉన్న నేపథ్యంలో ఎవరైనా అత్యవసరం అయితే తప్ప తగిన జాగ్రత్తలు తీసుకుంటూ బయటికి రావాలని హెచ్చరిస్తూనే పెన్షన్ లబ్ధిదారులను పంచాయతీ కార్యాలయం వద్ద గంటలు తరబడి ఉంచడం ఏంటని వారు విమర్శించారు. స్థానిక అధికారులు స్పందించి వెంటనే పెన్షన్ లబ్ధిదారులు ఇంటికే వెళ్లి కావాల్సిన పత్రాలు స్వయంగా తీసుకోవాలని సూచించారు. లేనట్లయితే పెన్షన్ అప్డేట్ కోసం వచ్చే వృద్ధులు వికలాంగులు వితంతువులు ఎండకు తట్టుకోలేక వడదెబ్బ గురై ప్రాణాలు మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉందని అన్నారు. కొన్ని పంచాయతీలలో పెన్షన్ దారులకు కావలసిన ఏర్పాట్లు అధికారులు చేయకపోవడం వలన వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురై మంచం పట్టిన ఆర్టీసీ అవుట్సోర్సింగ్ డ్రైవర్

**- డ్యూటీ ముగించుకొని వస్తున్న దారిలో యాక్సిడెంట్**

**- రెండు కాళ్లు విరిగిన వైనం తన కుటుంబాన్ని ఆర్టిసి యాజమాన్యం ఆదుకోవాలని వేడుకోలు**

**టేకులపల్లి మే 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చంద్రు తండా గ్రామపంచాయతీ సూర్య తండ గ్రామానికి చెందిన ధారావత్ రవి తండ్రి రాజు కొత్తగూడెం డిపో ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో మార్చి 26 వ రోజున రోజంతా తన డ్యూటీ చేసి ముగించుకొని సాయంత్రం 9 గంటలకు ఇంటికి వెళ్ళదలిచిన డ్రైవర్ని ఏ సి డి సార్ ఎగస్ట్రా డ్యూటీ డిఎం మేడం ఆర్డర్ అని చెప్పి భద్రాచలం వెళ్లాలని చెప్పారు తాను భద్రాచలం వెళ్లి తిరిగి కొత్తగూడెం వస్తుండగా మార్గ మధ్యలో నవభారత్ వద్ద కే సీఎం బంక్ వద్ద బస్సు యాక్సిడెంట్ అయి



తన రెండు కాళ్లు విరిగి పొత్తికడుపులో దెబ్బ తగలగా ట్రీట్మెంట్ చేసి రెండు కాళ్లకు ఆపరేషన్ చేయగా కడుపులో చిన్న పేగు తొలగించి ఆపరేషన్ చేశారు ఖమ్మం హాస్పిటల్లో 10 లక్షల రూపాయల ట్రీట్మెంట్ కి ఖర్చు అయినాయి ఇప్పుడు మంచాన పడి ఉన్న ఆర్టీసీ డ్రైవర్ కి యాజమాన్యం పట్టించుకోవడం లేదు తన భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు నా కుటుంబానికి ఆర్టిసి ఉద్యోగంలోని జీవనం పొందుతున్నారు ఆర్టీసీ యాజమాన్యం తన పట్ల దయతలిచి ఉన్నతాధికారులు సాయం చేసి తన కుటుంబాన్ని వేడుకోవాలని ఆర్టీసీ ఔట్సోర్సింగ్ డ్రైవర్ వాపోతున్నారు.

## పదవ తరగతి టాపర్ల ప్రతిభ సత్కార మహోత్సవం

**ఇల్లందు, మే 25, ప్రభాతవార్త:**

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రతిభా సత్కార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి పదవ తరగతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులతో పాటు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన టాపర్స్ ను ప్రత్యేకంగా సన్మానించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దన్ సింగ్, యంఈఓ ఉమా శంకర్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని, సమాజానికి ఆదర్శంగా



నిలవాలని సూచించారు. కొందరి దాతల సహకారంతో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రీజనల్ ప్రెసిడెంట్ యండి నవాబు షా, నేషనల్ కోఆర్డినేటర్ (సర్వీస్ విభాగం) ప్రసాద్, కర్ణ, క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, ఇగ్నిటర్స్ ఆఫ్ ప్రెసిడెంట్ నాగరాజు, కామన్ ఫార్మర్స్ ఫోరం సభ్యుడు బి నరసింహారావు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ హత్య

**- ఇల్లందులో న్యాయవాదుల విధుల బహిష్కరణ**

**ఇల్లందు, మే 25, ప్రభాతవార్త:**

హైదరాబాద్లో సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ దారుణ హత్యకు నిరసనగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. మాసబ్ట్యాంక్లో కారు ఎక్కుతున్న సమయంలో నెంబర్ ప్లేట్ లేని స్కార్పియో వాహనంతో ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు సమాచారం. వక్ఫ్ భూముల వివాదాలే హత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై సిట్ ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా



శిక్షి ంచాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో మోనం పాటించినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, బాలకృష్ణ ,సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సినీ కొరియోగ్రాఫర్ పొదిల శ్యామ్కు ఘన సన్మానం

**ఇల్లందు, మే 25, ప్రభాతవార్త:**

హైదరాబాదులోని భాస్కర ఆడిటోరియంలో జరిగిన ప్లానెట్డి కార్యక్రమంలో ఇల్లందుకు చెందిన సినీ కొరియోగ్రాఫర్ పొదిల శ్యామ్ ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ గద్దర్ ఉత్తమ చిత్రం అవార్డు గ్రహీత, రాజు వెడ్స్ రాంబాయి చిత్ర దర్శకుడు కాంపాటి సాయిలు, చిత్ర నిర్మాత వేణు చేతుల మీదుగా ఉత్తమ నృత్య దర్శకుడు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సినీ కొరియోగ్రాఫర్ శ్యామ్ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి అవార్డు ఇచ్చిన ప్లానెట్డి సంస్థకు, గద్దర్ అవార్డు గ్రహీత, రాజు వెడ్స్ రాంబాయి దర్శకుడు కాంపాటి సాయిలు, నిర్మాత వేణు చేతుల




మీదుగా ఈ అవార్డు అందుకోవడం సంతోషకరమన్నారు. ఈ ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షులుగా గడ్డం లాలయ్య

**గుండాల మే 25 ప్రభాతవార్త :**

అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల మహాసభ శనివారం మండలంలోని రోళ్ళగడ్డ గ్రామంలో జరిగింది. అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షునిగా గుండాల మండల కేంద్రానికి చెందిన గడ్డం లాలయ్యను చెట్టు పల్లి గ్రామానికి చెందిన బచ్చల సారయ్యలను ప్రధాన కార్యదర్శిగా వీరితో పాటు 19 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15, 20 రోజుల తర్వాత వర్షాకాలం ప్రారంభం కాబోతుందని వ్యవసాయం చేసే రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని అన్నారు. గత సంవత్సరం రైతులకు యూరియా కొరత ఏర్పడి 30 పంటలను యూరియా కొరత వల్ల వదిలేశారని అన్నారు.



వర్షాకాలం ప్రారంభమవుతున్న క్రమంలో వ్యవసాయ అధికారులు ఈ కొరతలను దృష్టిలో పెట్టుకొని రైతులకు యూరియా అందుబాటులోకి తేవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వ్యవసాయ బోర్లు వేసుకొని పంట తీస్తున్న క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ బోర్లకు స్మార్ట్ మీటర్లు పెట్టాలని ఆలోచన చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వర్షాకాలం మార్క్ ఫెడ్ ద్వారా గుండాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)కొనుగోలు చేసిన మొక్కజొన్నల గన్ని బ్యాగు డబ్బులు గోల్మాల్ జరిగినాయి అని ప్రచారం జరుగుతుందని పై అధికారులు విచారణ నిర్వహించి గన్ని బ్యాగుల డబ్బులు రైతుల ఖాతాల లో వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందు అభివృద్ధికి రూ.50 కోట్ల వినతి

**- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధుల కోరింపు**


**ఇల్లందు, మే 25, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి రూ.50 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, పట్టణంలోని పలు సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుదల, రహదారులు, కల్వర్టుల అభివృద్ధి, మున్సిపాలిటీ శుభ్రత కోసం ఆధునిక యంత్రాల కొనుగోలు వంటి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వ సహకారం అవసరమని తెలిపారు. ఇల్లందు అభివృద్ధిపై ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య వెల్లడించారు.

## ఐఎన్టియుసి పోరాట ఫలితమే ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు: గోచికొండ సత్యనారాయణ

**ఇల్లందు అర్బన్, మే 25, ప్రభాతవార్త:**



ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపుకు సంబంధించి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం ఐ ఎన్ టి యు సి పోరాట ఫలితమేనని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఇల్లందు ఏరియా జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ తెలిపారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, జేబీసీసీఐ స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు డా. బి. జనక్ ప్రసాద్ కృషి ఫలితంగానే ఈ వేతనాల పెంపు సాధ్యమైందన్నారు. ఈ అంశాన్ని పలుమార్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజ్ బోర్డులో ఈ అంశాన్ని చేర్చి ఒప్పించడంలో డా. జనక్ ప్రసాద్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ అభ్యర్థన మేరకు కనీస వేతనాల పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపుకు సంబంధించిన సర్క్యులర్ జారీ చేసిందని గోచికొండ సత్యనారాయణ తెలిపారు.

# ఈనెల 27న కామేపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ప్రమాణ స్వీకారం

**హాజరుకానున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఎంపీ బలరాం నాయక్,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**మండల కాంగ్రెస్ నాయకులు పిలుపు**

కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు కామేపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్,మండలానికి చెందిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ లో ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేత సన్మాన కా ర్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.సోమవారం పం డితాపురంలో నిర్వహించిన సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వారు వెల్లడించారు.కార్యక్రమంలో



ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కన కయ్య,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి స త్యనారాయణ గౌడ్, జిల్లా,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు.మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు,ఉప సర్పంచు లు,మాజీ ఎంపీటీసీలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కు మార్,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా నాయకులు తోటకూరి శివ య్య, ధనియాకుల హనుమంతరావు పి లుపునిచ్చారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ,మండల అధ్యక్షుల నియామకంలో కామేపల్లి మండల అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆరెం రవి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ సెక్రటరీగా సుంకరెడ్డి దామోదర్ రెడ్డి నియమించబడి నందుకు సన్మాన సత్కార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ముఖ్య అతిథులుగా ఎంపీ పోరిక బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్ర సాద్ తదితర జి ల్లా,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో కొమ్మినేని శ్రీనివాస రావు,వెంకటేశ్వ ర్లు,ఉప్పుగండ్ల వీరభద్రరావు, పాటిబండ్ల ప్రసాద్,భూక్య నాగేంద్ర బాబు, రాములు, విన్ని బాబు, వీరన్న, సాయన్న, మేకల లక్ష్మీ నారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు,భీముడు,బావ్ సింగ్,విట్టల్ రావు,సాయన్న పాల్గొన్నారు.

# నేడు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం

**పాల్గొననున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట, మే 25 ప్రభాతవార్త:

దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం ద్వారా నేడు అనగా మంగళవారం పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సహకార సంఘ సిఇఓ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 50శాతం రాయితీతో పంపిణీ చేసే ఈ కార్యక్రమాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 500 క్వింటాల జీలుగులు, 120 క్వింటాల జనుములు అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిలుగులు 30కేజీల బస్తా రూ.4905 కాగా సబ్సిడీ ధర రూ.2452లు, జనుములు 40కేజీల బస్తా రూ6220లు కాగా సబ్సిడీ 3110ల ధర చెల్లించి సన్నా చిన్న కారు రైతులకు ఇవ్వడం జరుగుతుందని కావున రైతులు తమ వెంట పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తో సొసైటీ నందు వ్యవసాయ విస్తరణ అధికారుల నుండి విత్తనాలు రాయించుకొని సొసైటీ నందు తీసుకోవాలని పేర్కొన్నారు.

# శీమకుర్తిని సత్కరించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టియూడబ్ల్యూజే, ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన శీమకుర్తి శ్రీనివాసరావుని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వీట్ తినిపించి సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులకు యూనియన్ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలను అందజేయాలని యూనియన్ బాధ్యులు శ్రీనివాసరావుకు సూచించారు. తన వంతు సహకారంగా ఏం చేయాలన్నా తప్పకుండా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, పాశం రామారావు, తోకల హరీష్ గుప్తా, కురిశెట్టి నాగబాబు నాయుడు, ఎండి ముజాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# హస్నాబాద్, జూపేడలో వీఓ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

తిరుమలాయపాలెం, మే 25 (ప్రభాత వార్త):

మండల పరిధిలోని హస్నాబాద్, జూపేడ గ్రామాల్లో మహిళా సంఘాల వీఓ భవనాల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఐకేపీ నిధులతో నిర్మించనున్న ఈ భవనాలతో గ్రామీణ మహిళలకు శాశ్వత సమావేశ వేదిక ఏర్పడనుంది. హస్నాబాద్ గ్రామంలో వీఓ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొవ్వూరు పద్మసత్తిరెడ్డి, జూపేడ గ్రామంలో సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం కొరకు స్థలంలో ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**మహిళా సంఘాలకు ఊతం**

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి, పొదుపు, రుణ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి సొంత భవనం ఎంతో అవసరమని అన్నారు. ఇన్నాళ్లు సమావేశాలకు సరైన వసతి లేక ఇబ్బంది పడుతున్నారని, భవన నిర్మాణం పూర్తయితే ఆ సమస్య తీరుతుందని తెలిపారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఐకేపీ ఏపీఎం, సీసీలు, గ్రామ వీఓఏలు, మహిళా సంఘాల నాయకులు, స్థానిక బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిటి రోడ్డు పనులు పరిశీలించిన జూపల్లి

అశ్వారావుపేట అర్బన్, మే 25 ప్రభాతవార్త:

స్థానిక భగత్‌సింగ్ సెంటర్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు నూతనంగా చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని అడిగి తెలుసుకుంటూ అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, నిబంధనల ప్రకారమే పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు. పట్టణ రూపురేఖలను మార్చడమే కాకుండా, ప్రజల సౌకర్యార్థం నిరంతరం శ్రమిస్తూ అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ చొరవను స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు ప్రత్యేకంగా అభినందించారు.






# సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

దమ్మపేట రూరల్ మే 25 ప్రభాతవార్త :

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి



ప్రణాళిక కార్యక్రమం లో ఇందిరా మహిళా శక్తి వారోత్సవాలలో మండల వ్యాప్తంగా మంజూరు అయిన 29 గ్రామ సమాఖ్య భవనాలు. సోమవారం శాసన సభ్యులు జారె ఆదినారాయణ గండుగులపల్లిలో పాల్గొని భూమిపూజ చేశారు. అదే సమయంలో మిగిలిన భవనాల భూమి పూజలో స్థానిక సర్పంచ్ లు పాలకవర్గం, గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు, మండలపరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి ,స్థానిక ఎ.పి.యం జె.సంతోష్ కుమార్ ,సంబంధిత సి.సి లు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో సమస్యలపై పోరాడాలి

అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి వగ్గెల



అర్జునరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ శాఖ కార్యదర్శిలు అందరూ సమాయత్తమై 2026 పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని సత్వరమే పూర్తి చేయాలని, అదేవిధంగా అశ్వారావుపేట మండలం, పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై పోరాటం చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. అశ్వరావుపేట మండలంలో పట్టణంలో అనర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నారనే వదంతులు వినిపిస్తున్న తరుణంలో అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్, సయ్యద్ జాకీర్, చీపుర్ల సత్యవతి, రిజ్వానా, రోహిణి, శ్రావణి, మార్తిన సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ట్రేడింగ్ టి యు సి ఐ సంఘీభావం**

*వైరా టౌన్ మే 25 (ప్రభాతవార్త)*

వైరాలో గత నాలుగు రోజులు గా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న దీక్ష శిబిరాన్ని వైరా పట్టణంలో సోమవారం సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సివై పుల్లయ్య ఎలిదిండి బాబు



మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న గ్రామదీపికలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిరక్ష య వైఖరిని అవలంబిస్తుందని అన్నారు. వేతనాలు పెంచకపోవడం తో శ్రమ దోపిడి గురి చేస్తున్నారని వారి యొక్క శ్రమను దోచు కుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది గ్రామ దీపికలు గత నాలుగు రోజులుగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగానిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు కూడా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం సోచినీయమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని హెల్త్ పాలసీ అమలుపరచాలని సీనియార్టీ ప్రాతిపదికన గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని అన్నారు. హెచ్ఆర్సి ఫాల్స ని కూడా అమలు చేయాలని గౌరవ వేతనం కాకుండా వారికి 20 వేల రూపాయలు మంజూరు చేయాలని గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ దీపికల సమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు సంఘీభావం మా మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి కుదురుపాక దర్గయ్య, పి వై ఎల్ పట్టణ అధ్యక్షులు పరస బద్రి, నాయకులు కన్నెగంటి అశోక్, పద్మావతి, శైలజ, ప్రభావతి, నిర్మల, మమత, తేజ, సంజు, రమాదేవి, రాధామణి, మల్లీశ్వరి, విజయలక్షి మ్మ, స్రవంతి, సైనాజ్, మరియు వైరా మండల గ్రామ దీపికలగౌరవ అధ్యక్షురాలు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపూడి గ్రామంలో నూతన అంగన్వాడి ప్రారంభోత్సవం

**ప్రారంభించిన సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు,మరియు ఖమ్మంజిల్లా శిషుసంక్షేమ అధికారి వేల్పుల విజేత**

*వైరా రూరల్ మే 25 (ప్రభాతవార్త)*

వైరా మండలం తాటిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, తెళ్ళురి వీరయ్య మరియు అధికారులు జిల్లా వెల్ఫేర్ అధికారి వేల్పుల విజేత, సిడిపిఓ త్రిపుర బాలసుందరి, సూపర్వైజర్ శ్రీలక్షి మ్మ, ఎంపీడీవో సక్రు నాయక్, ఎంఈఓ చావా శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్, పంచాయితీ సెక్రటరీ అజయ్, ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు, అంగన్వాడి టీచర్, అంగన్వాడి ఆయాలు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట.

**మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన.**

**మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ.**

*ఏన్కూరు, మే 25, ప్రభాత వార్త :*

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని.మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ అన్నారు. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో మహిళా సమాఖ్య (వివో)ల భవన నిర్మాణానికి మండల ప్రజా పరిషత్ అ భివృద్ధి అధికారి భాగ్యశ్రీ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో ప్రభుత్వం వెలుగుబాట వివో సభ్యులకు భవనం నిర్మించుకోవడానికి మంజూరు చేసింది. కాగా గ్రామపంచాయతీ సర్పంచ్..పాలకవర్గ సభ్యులు..ఐకెపి సిబ్బందితో పాటు మహిళా సంఘం సభ్యులు భూ మి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో భాగ్యశ్రీ



మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన..ప్రగ తి ప్రణాళికలో భాగంగా..99 రోజుల ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు.మహిళల సమావేశాలు..స్వ యం సహాయక సంఘాలు చేపట్టే పలు కార్యక్రమాలకు ఈ భవనము ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ప్ర తి గ్రామంలో గ్రామ సమైక్య భవనాలు నిర్మించి మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె అ న్నారు.మహిళలకు ఐక్యత చిహ్నంగా స్వ శక్తి సంఘాలను ప్రభుత్వం బలోపేతం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.మ హిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి..మహిళలు ఆత్మగౌరవంతో బ్రతకడానికి ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె సూచించారు.మహిళా సంఘాల సభ్యులు..తమ సమావేశాలను మరియు ఇతర కా ర్యకలాపాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల వారి ఆర్థిక..సామాజిక సాధికారత మరింత మెరుగు ప డుతుందని ఆమె అన్నారు.గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాల్సి న అవసరం ఉందని ఈ భవనం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం గ్రామంలో పర్యటించి నర్స రీ..పారిశుద్ధ్య పనులు. ఇందిరమ్మ ఇళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర సు రేష్ నాయక్,పిఆర్ ఏఈ సూర్యనారాయణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాంప్రసాద్,రేపల్లెవాడ కాంగ్రెస్ పార్టీ నాయ కులు నిమ్మల నరేందర్,భువనేశ్వర్ రాజు,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,సాయిన్ని వీ రబాబు,గ్రామ పంచాయతీ సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27,28న ఇల్లందులో జరిగే టీడీపీ డిజిటల్ మహానాడుకు కార్యకర్తలు భారీగా తరలి రావాలి

**కామేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ పిలుపు**

*కామేపల్లి,మే 25 ప్రభాతవార్త :*

ఈనెల 27,28 తేదీల్లో ఇల్లందులో జరిగే డిజిటల్ మహానాడుకు మండల నలు మూలల నుండి టిడిపి కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కామేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పు చ్చకాయల సత్యనారాయణ కోరారు.సోమవారం తాళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి సంవత్సరం మే 27, 28, 29 మూడు రోజులపాటు మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా



చంద్రబాబు నాయుడు ఖర్చులు తగ్గించుకోవాలని డిజిటల్ ద్వారా మహానాడు నిర్వహించి ప్రతి కార్యకర్తతో మాట్లాడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.టిడిపి కార్యకర్తలు సభ్యత కార్డు తీసుకొని మహానాడుకు హాజరు కా వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుచ్చకాయల రామకృష్ణ, నా యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలు జరిపితే చట్టరీత్యా నేరం

**పోషక విలువలు కల పదార్థాలు తీసుకోవాలి**

**నాను నగర్ తండా సర్పంచ్**

*కారేపల్లి మే 25 ప్రభాతవార్త*

గ్రామాల్లో బాల్య వివాహాలు జరిపితే చట్టరీత్యా నేరం అవుతుందని నాను నగర్ తండా సర్పంచ్ మాలోత్ విజయ అన్నారు.చీమలపాడు సెక్టార్ పరిధిలోని నానునగర్ తండా గ్రామంలో సర్పంచ్ మాలోత్ విజయ అధ్యక్షతన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళా వారోత్స వాల కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తప్పనిసరిగా తీసుకోవలసిన ఆహారము పోషక పదార్థాలు కలిగి ఉండే ఆకుకూరల తీసుకోవాలన్నారు.జంక్ ఫుడ్ తీసుకోకుండా ఉండాలని ఇంటి వద్ద చేసుకునే ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వంబాల్య వివాహాల నిర్మూలన చట్టం అమలులో ఉందని ప్రతి తల్లిదండ్రులు బాలికలు 18 సంవత్స రాల నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలనీ , లేనియెడల ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. మైనర్ బాలికలకు వివాహాలు చేస్తే చట్ట రిత్యా నేరము అన్నారు. సెక్టార్ సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, కిషోరి బాలికలకు రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వారికి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే మంచి ఆకుకూరలు కూరగాయలు ప్రతిరోజు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి కళావతి బి రజిత గర్భిణీలు బాలింతలు, యుక్త వయసు బాలికలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టను పరిరక్షించాలని తహసిల్దార్ కు గ్రామస్తుల వినతి

*కారేపల్లి మే 25 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గుట్టకింద గుంపు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్టను కాపాడి పర్యావరణాన్ని రక్షి ంచాలని సోమవారం తహసిల్దార్ ఎస్సై ను కలసి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సింగరేణి మండలం లో గుట్ట కింద గుంపు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్టను గోదాం పేరుతో సంబంధిత కాంట్రాకర్ మట్టి త్రవ్వి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గ్రామస్థులు అనేక దఫాలు మట్టి త్రవ్వకాన్ని అడ్డుకున్నామట్టి త్రవ్వి అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు మా గ్రామానికి పక్కనే గంగాదేవి గుట్టను అక్రమంగా త్రవ్వితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.మా కుల దైవం కాళికాదేవి విగ్రహం.సమ్మక్క గద్దెలు.గంగ విగ్రహాలకు సపోర్ట్ లేకుండా మట్టి తీస్తున్నారు అవి కూలి కింద పడిపోయే ప్రమాదం ఉంది.మా దైవం అంటే అంత చిన్న చూపా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మా మనోభావాలు దెబ్బ తీస్తే ఎంత వరకైనా ఉద్యమిస్తామని అన్నారు.ఇకనైనా అధికారులు జోక్యం చేసుకుని అక్రమ మట్టి దందా చేసే వారి పై చర్యలు తీసుకొని పచ్చటి గుట్టను కాపాడాలని తహసిల్దార్ ను కోరారు.గుట్ట త్రవ్వడం ఆపకపోతే అఖిల పక్షం సహకారం తీసుకొని నిరంతర పోరాటం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు. లక్షి మ్మ నర్సు. తోగర శ్రీను తో పాటు గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు






## చదువుతోనే పేదవాడు ధనవంతుడు కాగలడు

**- విశ్వశాంతి విద్యార్థికి మంత్రి తుమ్మల సత్కారం....**



**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త :**

క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పేదవారు సైతం ధనవంతులు కాగలరని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ పాలీసెట్2026 ప్రవేశ పరీక్షలో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించిన విశ్వశాంతి స్కూల్ విద్యార్థి అర్బాజ్ అలీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఘనంగాసత్కరించారు. అతని వున్నత చదువుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. సత్తుపల్లి ప్రాంతం నుంచి తొలిసారిగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. చదువు మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలో రాణించి సత్తుపల్లి ఖ్యాతిని మరింత పెంచాలని అర్బాజ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థి తండ్రి అఫ్జల్,ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను తుమ్మల అభినందించారు.

## సత్తుపల్లి నుండి కాళేశ్వరం పుష్కరాలకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్...

**- ఈనెల 30 రాత్రి 9 గంటలకు బస్సు ఆర్టీసీ డిఎం...**

**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త:**



కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి అంత్యపుష్కరాలకు సత్తుపల్లి డిపో నుండి ఒక ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సును ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతి అంత్యపుష్కరాలు కాళేశ్వరం లో జరుగుతున్న సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈనెల 30 శనివారం రాత్రి తొమ్మిది గంటలకు సత్తుపల్లి నుండి ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరి మరుసటి రోజు ఆదివారం ఉదయం నాలుగు గంటలకు కాళేశ్వరం చేరుకుంటుంది అని అన్నారు. భక్తులు కాళేశ్వరం లో సరస్వతి అంత్యపుష్కరాల సందర్భంగాస్నానమాచరించి, పూజల అనంతరం ఆదివారం ఉదయం 7 గంటలకు కాళేశ్వరం నుండి బయలుదేరి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యం లో ఉన్న రామప్పగుడి,గణపేశ్వరాలయం లను సందర్శించే వీలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను రాను పోను చార్జి పెద్దలకు 1200 రూపాయలు, పిల్లలకు 600 రూపాయలు గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు నందు మహాలక్ష్మి స్కీం వర్తించ చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9866619189, 9959225990, 9550767375 లను సంప్రదించాలని ఆయన కోరారు.

## సిఎస్ఆర్ నిధులతో సింగరేణి యాజమాన్యం ప్రజల ఆరోగ్యాలు కాపాడండి..

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రామలింగేశ్వర రావు..**



**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త:**

వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకి తీవ్ర రూపం దాల్చితుండటంతో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో సి ఎస్ ఆర్ నిధులు ద్వారా ప్రజలు ఆరోగ్యాలు కాపాడాల్సిందిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వర రావు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరంరాజుతో సోమవారం కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు బిజెపి అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.సమావేశంలోతీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం వెంటనే అత్యవసర చర్యలు చేపట్టాలనీ సత్తుపల్లి పట్టణం పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం నమోదవుతున్న తీవ్రమైన ఎండలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నయని ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నంబూరి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రతి కాలనీలో తాగునీటి సదుపాయాలు, గ్రామంలో చల్లని తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలి,ఉచిత వాటర్ ట్యాంకర్లు నడపాలి,బస్ స్టాప్‌లు, ప్రజా ప్రదేశాల్లో షేడ్ షెల్టర్లు నిర్మించాలి,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గ్లూకోజ్ పంపిణీ చేయాలి,మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలి తదితర వాటిని వెంటనే అమలు చేయాలని నంబూరు రామలింగేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి ఎస్ కె రహమతుల్లా మాజీ మండల అధ్యక్షుడు పరస రాంబాబు సీనియర్ నాయకులు చీకటి వసంతరావు మాజీ పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగ స్వామి పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఎంపీడీవో, సర్పంచ్...



**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, సర్పంచ్ పాయం నాగేంద్రబాబు మజ్జిగ ప్యాకెట్లను మెడికల్ కిట్స్ ను అందించారు. వేసవి ఎండలు రోజురోజుకి పెరుగుతున్న దృష్ట్యా నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాలు, మేరకు రుద్రాక్షపల్లి గ్రామం లో సుమారు 150 మంది ఉపాధి హామీ కూలీలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని వారికీ మెడికల్ కిట్స్ ,మజ్జిగ, ప్యాకెట్స్ టిఫిన్స్ ఎంపీడీవో సర్పంచ్ అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు బత్తుల భరత్, ఏపీవో బాబురావు గ్రామస్తులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## టీబీ పూర్తిగా నయమయ్యే వ్యాధి

**- కారాయిగూడెం సర్పంచ్ వంకాయలపాటి వెంకటేశ్వరావు**

**పెనుబల్లి, మే 25, ప్రభాతవార్త:**



క్షయవ్యాధి (టీబీ) పరీక్షలు, చికిత్స, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని కారాయిగూడెం గ్రామ సర్పంచ్ వంకాయలపాటి వెంకటేశ్వర రావు తెలిపారు. పెనుబల్లి మండలం పిహెచ్చి లంకా సాగర్ పరిధిలోని కారాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 240 మంది అనుమానిత క్షయవ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించగా, 81 మందికి ఎక్స్‌రేలు తీశారు. అలాగే కఫం (తేమడు) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్సతో పాటు ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డాక్టర్ కిరణ్ , సర్పంచ్ వెంకటేశ్వరరావు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ ఆఫీసర్ నాగేశ్వరరావు (హెచ్వి ) నిర్మల, ఆరోగ్య పర్యవేక్షకులు, ఎస్ టి ఎస్ సంజీవ్ రమాదేవి, ఎమ్ఎల్ హెచ్ పి లు కవిత, తిరుపతమ్మ, పుల్లమ్మ, అలేఖ్య, వెంకట నరసమ్మ, నాగేశ్వరి, నాగమణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, జీపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలుగువిత్తనాలు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్...

**సత్తుపల్లి మే 25 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పంపిణీ చేశారు. సత్తుపల్లి మండలం కిష్టారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు సోమవారం జీలుగు విత్తనాల పంపిణీ చైర్మన్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ చింతల లక్ష్మీ నారాయణ, సొసైటీ సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఐకెపి వివోఏ ల సమ్మెకు ఏఐటీయూసీ సంఘీభావం

**కల్లూరు, మే 25, ప్రభాతవార్త:**



కల్లూరు లోని ఐకెపి కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె కు సోమవారం ఏఐటియుసి సంఘీభావం తెలిపింది.వారి సమస్యలు వారి డిమాండ్లు న్యాయమైనవేనని వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వారిని వెట్టిచాకి గురి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎం. నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 22 సంవత్సరాలుగా వీరిని వెట్టిచాకిరికి గురి చేస్తూ ఇబ్బందులు పాలు చేస్తుందని అన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, జిల్లా నాయకులు రామాంజనేయులు, గాదే లక్ష్మి నారాయణ, శివరామకృష్ణ, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విధులు ఎగ్గొట్టిన అధికారులు, నామమాత్రపు విచారణపై ప్రజావాణిలో ఫిర్యాదు.!

### జూపేడలో డ్యూటీ ఎగ్గొట్టి కల్లు పార్టీ:
### వీడియో సాక్ష్యంతో బయటపడ్డ బాగోతం
### ఆసుపత్రికి తాళం వేసి పార్టీ:
### నిలదీసిన యువకుడిపై తప్పుడు కేసు,
### విచారణ పేరుతో బెదిరింపులు
### సాక్ష్యం ఉన్నా కాపాడేందుకే వైద్యాధికారుల తంటాలు

*తిరుమలాయపాలెం,మే 25(ప్రభాత వార్త)*

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో సుబ్లేడు పీహెచ్‌సీ, జూపేడ పల్లె దవఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)కు తాళాలు వేసి వైద్య సిబ్బంది పట్టపగలు కల్లు పార్టీ చేసుకున్న దృశ్యాలు వీడియో సాక్ష్యాలతో బయటపడ్డాయి. సుబ్లేడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. వసుంధర, జూపేడ ఎంఎల్‌హెచ్‌పి జ్యోస్నా, ఏఎన్‌ఎంలు ఆదిలక్ష్మి ౖ, ఎల్లమ్మ, ఆశా వర్కర్ ఉమా తదితరులు విధుల్లో ఉండాల్సిన సమయంలో పైనంపల్లి మామిడి తోటలో పుట్టినరోజు లేదా పెళ్లిరోజు పేరుతో విందులు చేసుకున్నట్లు వీడియోలు స్పష్టం చేస్తున్నాయి.అదే సమయంలో తన అమ్మమ్మ అస్వస్థతతో ఆసుపత్రికి వచ్చిన మట్టే మహేష్ అనే యువకుడు సిబ్బంది జాడ కోసం ఆరా తీయగా పార్టీ విషయం బయటపడింది. “రోగులు వస్తే మీరు ఇక్కడ విందులు చేసుకుంటారా?“ అని ప్రశ్నించినందుకు ఆగ్రహించిన సిబ్బంది, తమ తప్పు కప్పిపుచ్చుకునేందుకు మహేష్‌పై తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేశారు. నిలదీసిన యువకుడు మట్టే మహేష్పై పెట్టిన తప్పుడు కేసును పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**విచారణ తీరుపై స్థానికుల విమర్శలు**

గత శుక్రవారం సుబ్లేడులో జరిగిన విచారణలో జిల్లా వైద్యాధికారులు బాధితులు సమర్పించిన వీడియో, ఫోటో సాక్ష్యాలను పరిశీలించలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఘటనలో కీలకంగా ఉన్న ఏఎన్‌ఎం ఆదిలక్ష్మి ౖని విచారణకు పిలవలేదని బాధితులు తెలిపారు. విచారణకు వెళ్లిన ఫిర్యాదుదారుని సోదరుడు మట్టే సందీప్‌ను “కడుపులో నొప్పి వస్తే రేపు రావాలి కానీ, వీడియోలు తీయడమేంటి?“ అంటూ అధికారులు ప్రశ్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మట్టే సందీప్ ఫిర్యాదు.!**

సాక్ష్యాధారాలతో సహా సోమవారం మట్టే సందీప్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వీడియో సాక్ష ్యం ఉన్నందున డా. వసుంధర, జ్యోస్నా, ఆదిలక్ష్మి ౖ, ఎల్లమ్మ, ఉమా తదితరులపై తక్షణ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, నామమాత్రపు విచారణ చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలని నాలుగో రోజు దీక్ష:

### కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని వినూత్న నిరసన

*తిరుమలాయపాలెం, మే 25 (ప్రభాత వార్త):*


కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీఓఏల రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వీఓఏలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీఓఏ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మాట్లాడుతూ, 30 నుంచి 40 ఏళ్లుగా ఐకేపీలో ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్నామని, మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నా చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కనీస వేతనాన్ని అమలు చేసి, వేతనాన్ని వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వీఓఏలకు బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 57 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ అమలు చేయాలని, హెచ్‌ఆర్సీ పాలసీ వర్తింపజేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పని భారాన్ని తగ్గించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. పాలక ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం ఇవ్వడం లేదని మండిపడ్డారు. వీఓఏల దీక్షకు సీపీఎం, బీఆర్ఎస్ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మాచర్ల చంద్రయ్య, తంగెళ్ల రమేష్, కొమ్ము నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల నాయకుడు గంట కృష్ణగౌడ్, సంఘం మండల అధ్యక్షుడు రెడ్డిమల్ల నరేందర్, ప్రధాన కార్యదర్శి చావగాని ఉపేందర్ పాల్గొన్నారు. వీఓఏలు గుగ్గిళ్ల ఉమా, మండాది కళమ్మ, బొడ్డు కుసుమ, మాధురి, మేకల కృష్ణవేణి, రమణ, పద్మ, కరుణ, సుజాత, మంజుల, జయ, గోపోజు ఉపేంద్ర, విజయలక్ష్మి ౖ, సీహెచ్ జ్యోతి, షేక్ జానీ బేగం, సువర్ణ, ఉష, ఇందిర, పోలూరి విజయకుమారి, శ్రావణి, ధనలక్ష్మి ౖ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో పాలేరు పుణ్యక్షేత్ర మహోత్సవాలు

*కూసుమంచి, మే 25 (ప్రభాతవార్త ) :*

కూసుమంచి మండల పరిధిలోని పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో మహోత్స వాలు వేడుకగా జరుగుతున్నాయి. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ ఆధ్వర్యంలో జరుగుతున్న పుణ్యక్షేత్ర మహోత్స వాలలో ఖమ్మం మేత్రాసనం బిషప్ సెక్రటరీ ఫాదర్ విజయ్ కుమార్ సోమవారం పాల్గొని దైవ ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రభువు పవిత్రాత్మ వరాలు దేవుని మహిమకోసం , సంఘ అభివృద్ధికోసం ప్రసాదించబడినవని తెలిపారు. దేవుడు తల్లి మరియ ద్వారా యేసుక్రీస్తును ఈ లోకానికి పంపించాడని, అలాగే తల్లి మరియమ్మ సమక్షంలో అపొస్తులులపై పవిత్రాత్మను పంపి చర్చిని స్థాపించాడని వివరించారు.పవిత్రాత్మ ద్వారా ఒక వ్యక్తిలో మార్పు సంభవిస్తుందని, అది మానవుడి వల్ల కాదు దేవుని కృప వల్లనే జరుగుతుందని చెప్పారు. పవిత్రాత్మతో నింపబడిన అపొస్తులుల వలె క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా ఉండాలని, పవిత్రాత్మ శక్తితో అపొస్తులుల మాదిరిగా అవిశ్రాంతంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.దివ్య పూజాబలి అనంతరం పాలేరు పుణ్యక్షేత్ర డైరెక్టర్ రె. ఫా.కొమ్ము ఆంథోనీ భక్తుల సౌకర్యార్థం పుణ్యక్షేత్ర ఆవరణలో నిర్మించిన స్నానవాటికలు, టాయిలెట్స్, ప్రారంభించారు...ఈ కార్యక్రమంలో ఖమ్మం మేత్రాసనం కోశాధికారి .ఫాదర్ ఐజక్, ఫాదర్.కొమ్ము అంతోని, ఫాదర్ నవీన్, ఫాదర్.అశోక్, సిస్టర్ జెసింథ సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం రెండో రోజు వి జె ఫాదర్ టీ శౌరీ , తిరుమలయపాలెం విచారణ ఫాదర్ తుడుం తోమస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



# పంట అవశేషాలను తగలబెట్టొద్దు...

### కూసుమంచి మండల ఏవో రామడుగు వాణి

*కూసుమంచి, మే 25 (ప్రభాతవార్త ) :*

పంట అవశేషాలను రైతులు తగలబెట్టడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి రైతులకు సూచించారు. సోమవారం కూసుమంచి మండలంలోని అజ్మీరా హీరామాన్ తండా గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత హెచ్ టీ పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్థాలు , నానో ఎరువుల వినియోగం , నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడండి

### ప్రజావాణిలో తిరుమాలాపురం గ్రామస్తులు, రైతులు, యువకులు ఫిర్యాదు

*నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:*

తిరుమలాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వం భూమిని కొంతమంది రాజకీయ నాయకులు అధికారుల సహకారంతో ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని తిరుమలాపురం గ్రామనికి చెందిన రైతులు,



యువకులు సోమవారం నేలకొండపల్లి మండ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నేలకొండపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావుకు వారు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ ఫిర్యాదుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమలాపురం గ్రామం నందు గల సర్వే నెం: 64 విస్తీర్ణం కుంటలు గల ప్రభుత్వ భూమి కల్గి ఉంది. అట్టి భూమిని గ్రామానికి చెందిన బానోత్ మోహనరావు అనే వ్యక్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా పొందాలని ప్రయత్నిస్తున్నారని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని మీరు ఎలా పట్టా పొందాలని చూస్తున్నారని తాము ప్రశ్నించగా, మీరు నన్ను ఏమి చేయలేరు, నా వెనుక రాజకీయ నాయకులు, అధికారులు ఉన్నారని ఆయన మమ్మల్ని బెదిరిస్తున్నాడని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ విషయమై తగిన విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి కాపాడి, అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కామదన ప్రవీణ్, రైతులు, యువకులు బి.వీరన్న, బి.నాగేంద్ర, వేణు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళలతో ప్రజలను చైతన్యవంతం చేయాలి

### ప్రజా నాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణవెల్లడి

*నేలకొండపల్లి, మే 25ప్రభాతవార్త:*

ప్రజా కళల ప్రదర్శన ద్వారా ప్రజలను నిత్యం చైతన్యవంతం చేయాలని ప్రజా నాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు ప్రజా నాట్యమండలి మండల కమిటీ సమావేశం అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నందిగామ కృ!!ష్ణ మాట్లాడుతూ పాశ్చాత్య విష సంస్కృతి సాంప్రదాయాల ప్రభావంతో ప్రజా కళల పట్ల ఆదరణ తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా కళలు జానపద వృత్తి కళారూపాలు కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు విష సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి పాలేరు డివిజన్ ఉపాధ్యక్షులు దేగల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కాల్వ కోటేశ్వరరావు, రాములు, సామాల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతలో చారిత్రాత్మక ఘట్టం





## రాష్ట్రవ్యాప్తంగా 8 వేల స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన

## మహిళల అభివృద్ధితోనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి సాధ్యం

## 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కొత్తగూడెం, మే 25 ప్రభాతవార్త**

తెలంగాణలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేంద్ర రెడ్డి, శాసనసభ్యులు తదితరులతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 8 వేల ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా బలపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఒకేసారి 8 వేల స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేయడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశామని, ఇప్పటివరకు ఆ పథకం కోసం రూ.10 వేల కోట్లను ఆర్టీసీకి చెల్లించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మహిళా సంఘాల బ్యాంక్ లింకేజీ రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల రుణాలు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం రూ.1390 కోట్లు విడుదల చేసిందన్నారు. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గోదాములు, లాజిస్టిక్ పార్కులు స్థాపించి వ్యాపార రంగంలో ముందుకు రావాలని సీఎం సూచించారు. అవసరమైతే 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ధాన్యం నిల్వల నిర్వహణను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళా శక్తి సూపర్ బజార్లను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి ప్రముఖ రిటైల్ సంస్థలకు పోటీగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సూపర్ బజార్ల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను తక్కువ ధరకు లీజుకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అందిస్తున్న చీరలకు మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. 2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా,జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాలు కీలకంగా మారనున్నాయని తెలిపారు. జిల్లాలోని 471 గ్రామ పంచాయతీలకు గాను 321 వివో భవనాలకు ప్రభుత్వం మంజూరు కల్పించిందన్నారు. ఇప్పటికే 70 భవనాల నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతుండగా, సోమవారం మరో 138 భవనాలకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం మొత్తం 222 భవనాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. భవనాల నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల అభివృద్ధికి ఈ భవనాలు కేంద్రాలుగా ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం, మే 25 ప్రభాతవార్త**



ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ పద్మ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి శ్రీరామ్ పాల్గొన్నారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

పాల్వంచ శేఖర్ బంజరకు చెందిన చెరుకుపల్లి పద్మ తాను గత 15 సంవత్సరాలుగా రేకుల గుడిసెలో నివసిస్తున్నానని, సొంత స్థలం ఉన్నప్పటికీ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు మంజూరు కాలేదని పేర్కొంటూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ములకలపల్లి గ్రామానికి చెందిన గాదె మోహన్ రెడ్డి సర్వే నంబర్ 119లో 2 ఎకరాలు 17 గుంటల భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని, దీంతో రైతుబంధు తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేకపోతున్నానని తెలిపారు. త్వరితగతిన పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత విభాగానికి ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలానికి చెందిన మంగమ్మ ఆసరా పెన్షన్‌పై జీవనం సాగిస్తున్నానని, ప్రజాపాలన సభలో గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంకా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని పేర్కొంటూ ఉచిత విద్యుత్ మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామానికి చెందిన రాములు సర్వే నంబర్లు 413, 425, 439, 638/1లో వ్యవసాయ భూమి ఉన్నదని, ఆ భూములకు వారసత్వ పట్టా పాస్ పుస్తకాల కోసం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని తెలిపారు. తమ తండ్రి నుండి వారసత్వంగా సంక్రమించిన భూములకు తమ పేర్లపై పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం దమ్మపేట తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# గాలి, వాన బీభత్సం

## ప్రధాన రహదారిపై విరిగిపడిన చెట్లు
## అంతరాయం లేకుండా యంత్రాంగం చర్యలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 25:** సోమవారం సాయంత్రం జూలూరుపాడు ప్రాంతంలో ఒక్కసారిగా గాలి, వాన బీభత్సం సృష్టించింది. మండలంలోని పలు ప్రాంతాల్లో చల్లని జల్లులతో పాటు బలమైన గాలులు వీచాయి. ఇటీవల వారం రోజులుగా ఎండలు మండుతుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రోహిణి కార్తె ప్రారంభం రోజునే వాతావరణంలో ఒక్కసారిగా మార్పు సంభవించింది. ఆకాశం మేఘావృతమై ఆకస్మికంగా వర్షం కురిసింది. బలంగా గాలులు వీయడంతో వినోబానగర్ సమీపంలోని సీతారామ కాలువ వంతెన వద్ద ప్రధాన రహదారిపై భారీ చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో ఖమ్మం, కొత్తగూడెం ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీస్, మండల పరిషత్, రెవిన్యూ శాఖలు తక్షణమే స్పందించి ప్రధాన రహదారిపై రాకపోకలు అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టాయి.

# మీసేవ సేవల ధృవీకరణకు భౌతిక పత్రాలు అవసరం లేదు

## ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన పత్రాలనే పరిశీలించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం, మే 25 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, ప్రజలకు సులభతరంగా అందించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదాయ, కుల, నివాస, కుటుంబ సభ్యుల ధృవపత్రాలు, ఇబీసీ , ఓబీసీ తదితర సేవల ధృవీకరణ కోసం ఈ ఎస్ డి అభివృద్ధి చేసిన జీటిఏస్ !! ఎంఆర్ఐస్ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేషన్ అమలులో ఉన్నదని తెలిపారు. ఈ యాప్ ద్వారా సంబంధిత అధికారులు మీసేవ దరఖాస్తు వివరాలు, అప్లోడ్ చేసిన పత్రాలను ఆన్‌లైన్‌లో పరిశీలించి, అర్హత ఆధారంగా ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయాలు తీసుకునే విధానం అమల్లో ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో మీసేవ దరఖాస్తుల పరిశీలన కోసం ప్రజల నుండి ఎలాంటి భౌతిక పత్రాలను స్వీకరించరాదని స్పష్టం చేశారు. మండల, గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు కూడా భౌతిక పత్రాలను కోరరాదని సి సి ఎల్ ఏ కార్యాలయం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు మీసేవ దరఖాస్తులకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన అనంతరం ఎలాంటి భౌతిక పత్రాలను అధికారులకు లేదా సిబ్బందికి అందజేయవద్దని సూచించారు. జిల్లా పరిపాలన ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, ఇబ్బందుల్లేని సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మీసేవ సేవలకు సంబంధించిన సమస్యలు ఎదురైనట్లయితే సంబంధిత మండల అధికారులను లేదా జిల్లా మీసేవ మేనేజర్లను సంప్రదించాలని సూచించారు. మరింత సమాచారం కోసం కృష్ణమూర్తి - 9133122022, రాకేష్ - 9000420792, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు - 7337340825 ను కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచకపోతే సమ్మె తప్పదు

**- 26 వేల కనీస వేతనాల పెంపుకై కదం తొక్కుదాం**

**- ఎం.నరసింహ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



కల్లూరు, మే 25, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేలాదిమంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాల జీవోలు సవరించి కనీస వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసి ఏడాది గడుస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. సోమవారం కల్లూరులో జరిగిన యూనియన్ ఖమ్మం ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, జిల్లా ఏరియా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కాంట్రాక్టు కార్మికులకు 26వేల వేతనం పెంచాలని, ఏజెన్సీల విధానం రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు అందించాలన్నారు. జాతీయ,పండగ,ఆర్జిత సెలవులు ఇవ్వాలని, ఒక నెల వేతనం ఆస్పత్రి కార్మికులకు బోనస్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతృత్వంలో జరిగే ప్రతి పోరాటంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కనీస వేతనాల జీవోలు సవరణకు నోచుకోక దాదాపు పుష్కరకాలం గడిచిపోయిందని దీని ఫలితంగా వేలాది మంది కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కారణంగా ఏజెన్సీ నిర్వాహకులు ఆగడాలు పెరిగిపోయాయని, కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ సర్వీసెస్ కోసం ప్రభుత్వం ఐహెచ్ఎఫ్ఎంఎస్ నోటిఫికేషన్ ద్వారా మూడు సంవత్సరాల కాల వ్యవధితో ఏజెన్సీలను ఎంపిక చేసే విధానం కొనసాగుతున్నదని ప్రస్తుత ఏజెన్సీల కాల పరిమిత ముగిసి ఏడాది అవుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వైద్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రస్తుత ఏజెన్సులకే గడువులు పెంచుతూ అనుమతులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందిస్తున్నామని చెబుతున్న లోప భూయిష్ట అమలు విధానంతో కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా కార్మికుల కష్టం కాంట్రాక్టర్ల జేబులోకి వెళుతుందని అన్నారు. ఆసుపత్రుల కార్మికులకు వేతనాలు పెంచాలని విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండానే అనేక రూపాల్లో ఆందోళనలు అధికారులకు విన్నపాలు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు 26వేల కనీస వేతనం పెంచకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. వేతనాల పెంపు పోరులో కార్మికుల పెద్ద ఎత్తున కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, అధ్యక్షులు గాదె లక్ష్మీ మినారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తడికమల్ల యోబు కుమార్ , ఒడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా, మణి రాజు, చిన్న మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్ నాయకులు యామాల రాజు, ఇస్లావత్ వంశి, ఉండేటి ఆనందరావు, తోట పద్మ, ఇనపనూరి కుమారి, ఇరుకులపాటి పద్మా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీడీవో రవీందర్, ఏపిఎం వెంకట రామారావు**

కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:

మహిళల ఆర్థిక అభివృద్ధియే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో జి.రవీందర్, సెర్ప్ ఎపిఎం ఏవి రామారావు అన్నారు.కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ల క్ష్యంతో సమావేశాలు నిర్వహించుకోవడానికి వివోఏ





కార్యాలయాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా 24 వివోఏ కార్యాలయాలు నిర్మాణానికి అనుమతి వచ్చినట్లు తెలిపారు.ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు లేని వివోఏ లు ఉన్నాయని ప్రజా ప్రతినిధులు స్థలాలను గుర్తిస్తే వాటిలో కూడా వివోఏ కార్యాలయం నిర్మాణం చేస్తామని తెలిపారు.మండల కేంద్రంలో నాలుగు వివోఏ కార్యాలయాల ఏర్పాటుకు అనుమతులు వచ్చినట్లు తెలిపారు.సర్పంచ్ అజ్మీర బుల్లి, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి లు సోమవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఎన్.అశోక్, సీసీ బి.చైతన్య,మాజీ సర్పంచ్ అజ్మీర హరి నాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య,వివో అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల సెంటర్ లో ఫ్యాన్సీ షాపులో అగ్ని ప్రమాదం

కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల సెంటర్ లో ఓ ఫ్యాన్సీ షాపులో



సోమవారం సాయం త్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.షాపులో ఒక్కసారిగా మంటలు చెలరే గడంతో స్థానికులు భయాందోళనకు గుర య్యారు.సమాచారం అందుకున్న స్థానికులు, వ్యాపారులు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ప్రమాదంలో షాపు లోని వస్తువులు దగ్ధమైనట్లు సమాచారం.

## ముచ్చర్ల జాస్తిపల్లిలో ఈదురు గాలుల బీభత్సం

## లేచిపోయిన ఇంటి పైకప్పులు

కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లితదితర గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులు బీభత్సాన్ని సృష్టించాయి.దీంతో ఇంటి పై కప్పులు, రేకులు లేచిపోయాయి.కొన్ని ఇల్లులు, వాహనాలు దెబ్బతిన్నాయి.అకాల గాలి దుమ్ము వాన వలన సిరిపురపు రామయ్య ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసం అయ్యింది.సిరిపురపు రామయ్య ఇంటి పైకప్పు పూర్తిగా గాలిలోకి లేచి కొంచెం దూరంలో ఉన్న సిరిపురపు సుధాకర్ ఇంటి మీద పడడం జరిగింది.సుధాకర్ వాహనం ధ్వంసం అయింది. ఇంటి వెనుక భాగం లోని రేకులు సైతం ధ్వంసం అయ్యాయి.ఈదురు గాలుల బీభత్సానికి నష్టం వాటిల్లిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదు కోవాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, గ్రామస్తులుకోరారు.



